


epaper. aksharakalam. com

# అక్షరకలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com

సంపుటి : 19 సంచిక : 191 | 09-10-2026 శుక్రవారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | Published from Nalgonda, circulated throughout Telangana state | పేజీలు : 8 వెల : రూ.1.00

# ఢిల్లీలో ప్రతిపక్షాల నిరసన..

ఇంటర్నెట్ డెస్క్:

**ఢిల్లీలో కొనసాగుతున్న ప్రతిపక్షాల నిరసన కార్యక్రమంలో ఉద్రిక్తత చోటుచేసుకుంది. ప్రధాని నరేంద్ర మోదీకి అనుకూలంగా నినాదాలు చేసిన ఓ వ్యక్తిపై కొందరు నిరసనకారులు దాడి చేశారు. ఈ ఘటన ఢిల్లీలోని కనాట్ ప్లేస్ ప్రాంతంలో చోటుచేసుకుంది. ఎన్నికల సంఘం కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా ప్రతిపక్ష ఎంపీలు, ఇతర కార్యకర్తలు నిరసన నిర్వహిస్తున్న సమయంలో ఈ ఘటన జరిగింది.**

నిరసన ప్రాంతానికి సమీపంలో ఓ వ్యక్తి ప్రధాని మోదీకి అనుకూలంగా నినాదాలు చేయడంతో అక్కడ ఉన్న కొందరు అతడిని అడ్డుకున్నారు. అనంతరం అతడిపై దాడి చేశారు. అతడిని కొట్టడంతో పాటు దుస్తులు కూడా చించివేశారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు జోక్యం చేసుకుని ఆ వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం అతడిని విడిచిపెట్టారు. ఘటనకు సంబంధించిన వీడియోలు కూడా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.మోదీకి అనుకులంగా నినాదాలు చేసిన వ్యక్తిపై కాంగ్రెస్ దాడి చేయడాన్ని బీజేపీ ఖండించింది. 'కాంగ్రెస్ కార్యకర్తల తీరు సిగ్గుచేటు! ఒక భారత పౌరుడు ప్రధాని నరేంద్రమోదీకి అనుకూలంగా నినాదాలు చేస్తే, కాంగ్రెస్ కార్యకర్తలు అతణ్ని చుట్టుముట్టి కొట్టారు' అంటూ బీజేపీ అధికార ప్రతినిధి ప్రదీప్ భండారి 'ఎక్స్' ద్వారా స్పందించారు.







## ఈసీపై ఇండియా కూటమి పోరు..

# 'ముందు లంచ్.. తర్వాత నిరసన' ఫార్ములా!

2 లో..

ఢిల్లీలో ఎన్నికల కమిషన్‌పై ఇండియా కూటమి పోరు కొనసాగుతోంది. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా విపక్ష ఎంపీలు చేపట్టిన ఆందోళన మూడో రోజుకు చేరింది. ఈ నేపథ్యంలో కొత్త ఫార్ములాను ఫాలో అవుతున్నారు కూటమి నేతలు! 'ముందు లంచ్.. తర్వాత నిరసన!' అన్నట్టు సాగుతోంది వారి తీరు. బుధవారం సాగర్ రత్నలో భోంచేసి ఆందోళనకు బయలుదేరిన విపక్ష నేతల కోసం.. గురువారం మోయెట్స్ రెస్టారెంట్‌లో భోజనం ఏర్పాటు చేశారు. ఆ తర్వాత అక్కడి నుంచి రాజ్‌ఘాట్‌కు వెళ్లి నిరసన కొనసాగించనున్నట్లు తెలుస్తోంది.

## సీఈసీ జ్ఞానేశ్ కుమార్ భద్రత

# పెంచిన కేంద్రం.. ఛత్తీస్‌గఢ్ పర్యటన వాయిదా



2

ఎస్ఐఆర్‌కు వ్యతిరేకంగా, కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ రాజీనామాను డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా ఆందోళనలు రోజురోజుకు ఉధృతమవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆయనకు భద్రత పెంచుతూ గురువారం కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. ఆయనకు జెడ్ ప్లస్ భద్రత కల్పించింది. ఇప్పటికే ఆయనకు వీఐపీ భద్రత ఉంది. దీనిని జెడ్ ప్లస్‌కు పెంచింది. ఢిల్లీతోపాటు ఆగ్రాలోని ఆయన నివాసం వద్ద నిరసనకారులు పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టారు.

## రైతులపై కేసులు నమోదు..

# అత్యంత హేయమైన చర్య: ఎమ్మెల్యే హరీశ్ రావు



2

జూరాల ప్రాజెక్టు నుంచి నీటిని విడుదల చేయాలని ఆందోళన చేసిన రైతులపై పోలీసులు కేసు నమోదు చేయడంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు మండిపడ్డారు. దీనిపై గురువారం తన ఎక్స్ ఖాతా వేదికగా ఆయన స్పందించారు. 'కళ్ల ముందే ఎండుతున్న పంటలకు జూరాల నీటిని విడుదల చేయాలని ఆందోళన బాట పట్టిన రైతులపై కేసులు నమోదు చేయడం అత్యంత హేయమైన చర్య.

## తెలంగాణకు కేసీఆరే శ్రీరామ రక్ష..

# బీఆర్ఎస్‌దే అధికారం: తలసాని



2

తెలంగాణ రాష్ట్రానికి బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆరే శ్రీరామ రక్ష అని ఆ పార్టీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ స్పష్టం చేశారు. తెలంగాణలో రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ కచ్చితంగా అధికారంలోకి వస్తుందని జోస్యం చెప్పారు. తద్వారా తెలంగాణ ప్రజల కష్టాలు త్వరలోనే తీరతాయని విశ్వాసం వ్యక్తం చేశారు. శ్రీవేంకటేశ్వర స్వామి వారిని ఆయన దర్శించుకున్నారు.



2

## లోక్‌భవన్ వద్ద ఉద్రిక్తత..

# మహేశ్ గౌడ్, మంత్రుల అరెస్ట్

లోక్‌భవన్ వద్ద ఆందోళనకు దిగిన టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, మంత్రులను పోలీసులు అరెస్ట్ చేయడంతో ఉద్రిక్తత చోటు చేసుకుంది. కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఈరోజు(గురువారం) 'ఛలో లోక్‌భవన్'కు కాంగ్రెస్, టీజేఏస్, లెఫ్ట్ పార్టీలు పిలుపునిచ్చాయి.

2

## నానా పటేకర్ స్మృతి

# భారతీయ సినిమాకు తీరని లోటు: రేవంత్‌రెడ్డి



## తెలంగాణను బీజేపీ టార్గెట్ చేసింది.. 92 లక్షల

# ఓట్లు తొలగించారంటూ మహేశ్ ఆరోపణలు

మోదీ ప్రభుత్వం ఏ విధంగా వ్యవహరిస్తుందో దేశ ప్రజలు గమనిస్తున్నారని.. ఇప్పటికైనా దేశ ప్రజలు మేల్కోవాలని పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. లోక్‌భవన్ వద్ద మీడియాతో మాట్లాడుతూ.. అధికారంలో ఉండడానికి మోదీ ప్రభుత్వం కుట్రలు చేస్తోందని ఆరోపించారు. ప్రజాస్వామ్యాన్ని సీఈసీ జ్ఞానేష్ ఖూనీ చేస్తున్నారని మండిపడ్డారు. దేశంలో యథేచ్ఛగా ఓట్ చోరీ జరుగుతోందని ఆరోపణలు గుప్పించారు. తాము ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలుపుతున్నామన్నారు.



# ఈసీపై ఇండియా కూటమి పోరు.. 'ముందు లంచ్.. తర్వాత నిరసన' ఫార్ములా!

**ఇంటర్నెట్ డెస్క్:**

ఢిల్లీలో ఎన్నికల కమిషన్‌పై ఇండియా కూటమి పోరు కొనసాగుతోంది. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా విపక్ష ఎంపీలు చేపట్టిన ఆందోళన మూడో రోజుకు చేరింది. ఈ నేపథ్యంలో కొత్త ఫార్ములాను ఫాలో అవుతున్నారు కూటమి నేతలు! 'ముందు లంచ్.. తర్వాత నిరసన!' అన్నట్టు సాగుతోంది వారి తీరు. బుధవారం సాగర్ రత్నలో భోంచేసి ఆందోళనకు బయలుదేరిన విపక్ష నేతల కోసం.. గురువారం మోయెట్స్ రెస్టారెంట్‌లో భోజనం ఏర్పాటు చేశారు. ఆ తర్వాత అక్కడి నుంచి రాజ్‌ఘాట్‌కు వెళ్లి నిరసన కొనసాగించనున్నట్లు తెలుస్తోంది. ఎంపీలను తీసుకెళ్లేందుకు హోటల్ బయట బస్సులు కూడా సిద్ధం చేశారు. మొత్తంగా ఈసీపై పోరాటం నేపథ్యంలో రెస్టారెంట్లు, నిరసన ప్రదేశాలు మారినా.. లంచ్ తర్వాతే ఆందోళన అనే ఫార్ములా మాత్రం యథాతథంగా కొనసాగుతోంది.కాగా.. బుధవారంనాడు జంతర్‌మంతర్ వద్దకు వెళ్లి నిరసన చేపట్టేందుకు యత్నించిన విపక్ష నేతలను పోలీసులు అడ్డుకున్నారు. ఈ హైడ్రామాలో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ సహా పలువురు నేతలను అదుపులోకి తీసుకున్నారు. ఈ నేపథ్యంలో షాంగ్రిలా హోటల్ వద్ద.. ప్రియాంక గాంధీ రాజ్యాంగ ప్రతిని చేతిలో పట్టుకుని రోడ్డుపై పడుకుని నిరసన తెలపగా.. రాహుల్ పోలీసుల వాహనంలోకి వెళ్లేందుకు నిరాకరించారు. ఈ క్రమంలో ప్రియాంకతో పాటు రాహుల్‌పై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు పోలీసులు.మరోవైపు రేపు(ఈ నెల 9న) రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముతో ఇండియా కూటమి నేతలు భేటీ కానున్నట్టు తెలుస్తోంది. ఎన్నికల సంఘంపై ఫిర్యాదు చేసేందుకు 15 మంది ఎంపీలతో భేటీ కోరగా.. 10 మంది సభ్యుల ప్రతినిధి బృందానికి రాష్ట్రపతి భవన్ అనుమతి ఇచ్చింది. ఈ నేపథ్యంలో రాహుల్ గాంధీ, ఖర్గే, అఖిలేశ్ యాదవ్, తేజస్వీ యాదవ్, మమతా బెనర్జీ వంటి ప్రముఖ నేతలు ఈ బృందంలో పాల్గొనే అవకాశాలున్నాయి. ఇదిలా ఉండగా.. ఇండియా కూటమి నిరసనల నేపథ్యంలో ఢిల్లీలో భద్రతను కట్టుదిట్టం చేశారు పోలీసులు. జ్ఞానేశ్ కుమార్ నివాసం, ఎన్నికల సంఘం కార్యాలయం వద్ద అదనపు బలగాలను మోహరించారు.

# సీఈసీ జ్ఞానేశ్ కుమార్ భద్రత పెంచిన కేంద్రం.. ఛత్తీస్‌గఢ్ పర్యటన వాయిదా

**ఢిల్లీ,**

ఎస్ఐఆర్‌కు వ్యతిరేకంగా, కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ రాజీనామాను డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా ఆందోళనలు రోజురోజుకు ఉధృతమవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆయనకు భద్రత పెంచుతూ గురువారం కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. ఆయనకు జెడ్ ప్లస్ భద్రత కల్పించింది. ఇప్పటికే ఆయనకు వీఐపీ భద్రత ఉంది. దీనిని జెడ్ ప్లస్‌కు పెంచింది. ఢిల్లీతోపాటు ఆగ్రాలోని ఆయన నివాసం వద్ద నిరసనకారులు పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టారు. దీంతో కేంద్రం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.దాంతో ఢిల్లీ, ఆగ్రాలోని ఆయన నివాసాలు, ఎన్నికల సంఘం ప్రధాన కార్యాలయం వద్ద సీఐఎస్ఎఫ్, సీఆర్పీఎఫ్, ఆర్పీఎఫ్‌తోపాటు ఢిల్లీ పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.మరోవైపు భద్రతా కారణాల దృష్ట్యా సీఈసీ జ్ఞానేశ్ కుమార్ ఛత్తీస్‌గఢ్ పర్యటన అర్ధాంతరంగా వాయిదా పడింది. ఆయన రెండు రోజుల పాటు ఆ రాష్ట్రంలో పర్యటించాల్సి ఉంది. కానీ ఆయన పర్యటన హఠాత్తుగా వాయిదా పడింది. మళ్లీ ఈ పర్యటన ఎప్పుడు అనేది తర్వాత ప్రకటిస్తామని ఈసీ కార్యాలయం వెల్లడించింది. ఇంకో వైపు జ్ఞానేశ్ కుమార్ రాజీనామా డిమాండ్ చేస్తూ.. కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు, కాక్రోచ్ జనతా పార్టీ దేశంలోని వివిధ నగరాల్లో ఆందోళనలు, ర్యాలీలు చేపడుతున్న సంగతి తెలిసిందే.

# లోక్‌భవన్ వద్ద ఉద్రిక్తత.. మహేశ్ గౌడ్, మంత్రుల అరెస్ట్

**హైదరాబాద్,**

లోక్‌భవన్ వద్ద ఆందోళనకు దిగిన టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, మంత్రులను పోలీసులు అరెస్ట్ చేయడంతో ఉద్రిక్తత చోటు చేసుకుంది. కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఈరోజు(గురువారం) 'ఛలో లోక్‌భవన్'కు కాంగ్రెస్, టీజేఎస్, లెఫ్ట్ పార్టీలు పిలుపునిచ్చాయి. ఈ నిరసనలో తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు, మంత్రులు, ఇండియా కూటమి రాష్ట్ర నేతలు పాల్గొని ఆందోళనకు దిగారు. ఈ నేపథ్యంలో పోలీసులు అప్రమత్తమయ్యారు. ఖైరతాబాద్ నుంచి లోక్‌భవన్ వైపు ర్యాలీగా




బయలుదేరిన నేతలను అడ్డుకున్నారు.లోక్‌భవన్‌కు 300 మీటర్ల దూరంలో బారికేడ్లు ఏర్పాటు చేశారు. లోక్‌భవన్ వైపుకు రానీయకుండా ఆందోళనకారులను బారికేడ్లతో అడ్డుకున్నారు. దీంతో అక్కడ ఉద్రిక్తత చోటు చేసుకుంది. ర్యాలీని అడ్డుకున్న పోలీసులపై మంత్రులు, ఎమ్మెల్యేలు ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే ఆందోళనకు దిగిన వారిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్, మంత్రులు శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్, అజారుద్దీన్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. వారిని పంజాగుట్ట పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. మరోవైపు దేశవ్యాప్తంగా ఇండియా కూటమి ఆధ్వర్యంలో నిరసనలు కొనసాగుతున్నాయి.



# సైబర్ ఫ్రాడ్‌ను అడ్డుకునేందుకు అంతర్జాతీయ వ్యవస్థ కావాలి

ఇలాంటి మోసాలు ఏ ఒక్కదేశానికీ పరిమితం కాదు

సైబర్ భద్రత కోసం సంస్థలు కలిసి పనిచేయాలి

నేరాలను మూలాల వద్దే అరికట్టాలి

టెక్నాలజీని అందరికీ అందుబాటులోకి తెచ్చేందుకు గట్టి చర్యలు

ప్రస్తుతం అనేకం దేశీయంగానే ఉత్పత్తి

ప్రభుత్వ సేవలు మొబైల్ ఫోన్స్‌లో అందుబాటులో

ప్రధాని నరేంద్ర మోదీ

**ఇంటర్నెట్ డెస్క్:**

సైబర్ మోసాలను అడ్డుకునేందుకు అంతర్జాతీయ స్థాయి వ్యవస్థను ఏర్పాటు చేయాలని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. ఇలాంటి మోసాలు ఏ ఒక్కదేశానికీ పరిమితం కావని, వీటికి సరిహద్దులు అడ్డుకాదని చెప్పారు. న్యూఢిల్లీలో ఇండియా మొబైల్ కాంగ్రెస్ (×వీజ) సమావేశాలను నేడు ప్రధాని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైబర్ భద్రత కోసం ఆర్థిక సంస్థలు, టెలికం కంపెనీలు, నియంత్రణ సంస్థలు కలిసి పనిచేయాలని సూచించారు. నేరాలను మూలాల వద్దే అరికట్టాలని చెప్పారు. పౌరులకు చేరే దాకా ఆగకూడదని స్పష్టం చేశారు. ప్రధాని తన ప్రసంగానికి ముందు బాలీవుడ్ నటుడు నానా పటేకర్ మృతిపై సంతాపం తెలిపారు. అనంతరం తన ప్రసంగాన్ని కొనసాగించారు. 2022 ఐఎంసీ సమావేశంలో 5జీని లాంఛ్ చేసిన విషయాన్ని గుర్తు చేసుకున్నారు. ప్రస్తుతం ఆ సాంకేతికత ప్రతి జిల్లాకు చేరిందని చెప్పారు. ప్రస్తుతం భారత్ 5జీ నెట్‌వర్క్‌కు 5.5 లక్షల బేస్ స్టేషన్లు పునాదిగా ఉన్నాయని చెప్పారు. 2022తో పోలిస్తే మొబైల్ ఇంటర్నెట్ వేగం 10 రెట్ల మేర పెరిగిందని చెప్పారు. ఈ ప్రయాణంలో ఐఎంసీ కీలక పాత్ర పోషించిందని కొనియాడారు. దశాబ్దం క్రితం భారత్‌లో డిజిటల్ అంతరం ఓ పెద్ద సవాలుగా ఉండేదని చెప్పారు. ఈ పరిస్థితిని చక్కదిద్దేందుకే డిజిటల్ ఇండియా క్యాంపెయిన్‌ను లాంఛ్ చేశామని చెప్పారు. టెక్నాలజీని అందరికీ అందుబాటులోకి తెచ్చేందుకు గట్టి చర్యలు తీసుకున్నామని చెప్పారు. నాటి అంతరం ఇప్పుడు లేదని ప్రధాని అన్నారు.మొబైల్ ఫోన్లు, టెలికం హార్డ్‌వేర్ స్వదేశంలోనే తయారయ్యేలా సంస్థలను ప్రభుత్వం గతంలో కోరిందని చెప్పారు. ప్రస్తుతం అనేకం దేశీయంగానే ఉత్పత్తి అవుతున్నాయని అన్నారు. మొబైల్ ఫోన్స్‌లో ఎన్నో మార్పులు వచ్చాయని, సుపరిపాలన అందించేందుకు అవి సాధనాలుగా మారాయని వ్యాఖ్యానించారు. ప్రభుత్వ సేవలు మొబైల్ ఫోన్స్‌లో అందుబాటులో ఉన్న విషయాన్ని చెప్పారు. మొబైల్ ఫోన్స్ కారణంగా విద్య సామాన్యులకు మరింత చేరువైందని అన్నారు. కొవిడ్ సమయంలో 25 కోట్ల మంది విద్యార్థులను అనుసంధానం చేసేందుకు టెలికం నెట్‌వర్క్‌లు ఉపయోగపడ్డాయని గుర్తు చేశారు. నేరుగా నగదు బదిలీల రూపంలో ప్రజలకు రూ.50 లక్షల కోట్లు అందాయని చెప్పారు. ఏటా నిర్వహించే ఈ టెలికం ఐఎంసీ సమావేశాల్లో దేశవ్యాప్తంగా టెలికం సంస్థలు పాల్గొంటాయన్న విషయం తెలిసిందే.




India Mobile Congress 2026: PM Modi Inaugurates 10th Edition, 6G and AI Take Centre Stage

# రైతులపై కేసులు నమోదు.. అత్యంత హేయమైన చర్య: ఎమ్మెల్యే హరీశ్ రావు

**హైదరాబాద్,**

జూరాల ప్రాజెక్టు నుంచి నీటిని విడుదల చేయాలని ఆందోళన చేసిన రైతులపై పోలీసులు కేసు నమోదు చేయడంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు మండిపడ్డారు. దీనిపై గురువారం తన ఎక్స్ ఖాతా వేదికగా ఆయన స్పందించారు. 'కళ్ల ముందే ఎండుతున్న పంటలకు జూరాల నీటిని విడుదల చేయాలని ఆందోళన బాట పట్టిన రైతులపై కేసులు నమోదు చేయడం అత్యంత హేయమైన చర్య. రేవంత్ పాలనలో రైతుల చేతులకు బేడీలు వేయడం, పోలీస్ స్టేషన్లలో కేసులు పెట్టడం పరిపాటిగా మారడం సిగ్గుచేటు'.'ఇంజనీర్లతో రైతులపై కేసులు పెట్టించడం కాంగ్రెస్ ప్రభుత్వ దిగజారుడుతనానికి నిదర్శనం. మీ చేతగానితనం వల్ల ఈరోజు పంటలకు నీళ్లు అందక ఎండిపోతున్న దుస్థితి. కడుపు మండిన రైతన్న రోడ్డెక్కి నిలదీస్తే అక్రమ కేసులు బనాయిస్తారా?. పోలీసులను ప్రయోగించి భయభ్రాంతులకు గురి చేస్తారా? ఇదెక్కడి దుర్మార్గం? ఇదెక్కడి అన్యాయం?. కృష్ణాలో నీటి ప్రవాహాలు ఉన్నప్పుడు నీటిని లిఫ్ట్ చేయకుండా ఉద్దేశ్యపూర్వకంగా నిర్లక్ష్యం వహించింది మీరు'.'నీళ్లను ఒడిసి పట్టకుండా, విడిచిపెట్టి తెలంగాణకు జల ద్రోహం చేసింది మీరు. తప్పు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తే, శిక్ష రైతులు అనుభవించాలా?. సాగునీరు లేక, కరెంట్ లేక రైతులు రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేస్తుంటే.. పరిష్కరించాల్సింది పోయి.. కేసులు అక్రమ కేసులు పెడతారా?. ఇది ప్రజా పాలననా? లేక ప్రజా పీడననా?. రైతులపై పెట్టిన కేసులు వెంటనే ఉపసంహరించుకోవాలని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నాం. రైతు వ్యతిరేక చర్యలు ఇలాగే కొనసాగిస్తే, పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరిస్తున్నాం' అని హరీశ్ రావు పేర్కొన్నారు.

# నానా పటేకర్ మృతి భారతీయ సినిమాకు తీరని లోటు: రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్,**

ప్రముఖ నటుడు నానా పటేకర్ మృతి పట్ల తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. భారతీయ సినీ పరిశ్రమలో నానా పటేకర్ మరణం తీరని లోటని పేర్కొన్నారు. హిందీ, మరాఠీ చిత్ర పరిశ్రమల్లో తనదైన శైలిలో నటిస్తూ ఆయన చెరగని ముద్ర వేశారని సీఎం కొనియాడారు.అద్భుతమైన నటన, సహజమైన అభినయంతో నానా పటేకర్ ప్రేక్షకుల హృదయాల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారని తెలిపారు. విభిన్న పాత్రలకు, తన నటనా ప్రతిభతో ప్రాణం పోసిన ఆయన.. భారతీయ సినిమా రంగానికి అందించిన సేవలు చిరస్మరణీయమని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఎన్నో దశాబ్దాల పాటు తన అద్భుతమైన నటనతో ప్రేక్షకులను అలరించిన నానా పటేకర్ ఇక లేరనే వార్త సినీ అభిమానులకు తీవ్ర విషాదాన్ని మిగిల్చిందని అన్నారు.నానా పటేకర్ మృతి నేపథ్యంలో ఆయన కుటుంబ సభ్యులు, సన్నిహితులు, అభిమానులకు సీఎం రేవంత్‌రెడ్డి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులకు దేవుడు ధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు. నానా పటేకర్ పోషించిన పాత్రలు, ఆయన సహజమైన నటనా శైలి, సినీ రంగానికి చేసిన సేవలు ఎప్పటికీ గుర్తుండిపోతాయని సీఎం పేర్కొన్నారు. భారతీయ సినిమా చరిత్రలో ఒక విశిష్ట నటుడిగా ఆయనకు ప్రత్యేక స్థానం ఉంటుందని అన్నారు. నానా పటేకర్ ఆత్మకు శాంతి చేకూరాలని సీఎం రేవంత్‌రెడ్డి ప్రార్థించారు.

# తెలంగాణకు కేసీఆరే శ్రీరామ రక్ష.. బీఆర్ఎస్‌దే అధికారం: తలసాని

**తిరుమల,**

తెలంగాణ రాష్ట్రానికి బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆరే శ్రీరామ రక్ష అని ఆ పార్టీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ స్పష్టం చేశారు. తెలంగాణలో రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ కచ్చితంగా అధికారంలోకి వస్తుందని జోస్యం చెప్పారు. తద్వారా తెలంగాణ ప్రజల కష్టాలు త్వరలోనే తీరతాయని విశ్వాసం వ్యక్తం చేశారు. గురువారం తిరుమలలో కొలువుదీరిన శ్రీవేంకటేశ్వర స్వామి వారిని ఆయన దర్శించుకున్నారు. అనంతరం ఆనందనిలయం వెలుపల తలసాని శ్రీనివాసయాదవ్ విలేకర్లతో మాట్లాడారు.ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలు కరెంటు కష్టాలతో పాటు తాగునీటికి ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో రైతులకు కనీసం 6 గంటలు కూడా కరెంటు ఇవ్వడం లేదంటూ ప్రభుత్వంపై మండిపడ్డారు. గత పదేళ్ల కేసీఆర్ ప్రభుత్వంతో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శమైన పరిపాలన అందించిందని ఈ సందర్భంగా తలసాని శ్రీనివాసయాదవ్ వివరించారు. అంతకుముందు శ్రీవారిని దర్శించుకున్న ఆయనకు ఆలయంలో పూజారులు తీర్థ ప్రసాదాలు అందజేశారు.మరో వైపు ఈ రోజు ఉదయం తిరుమల శ్రీవారిని మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి, తెల్ల కాగితం సినిమా హీరో హర్ష రోషన్, హీరోయిన్ నక్షత్ర, దర్శకుడు రమేశ్‌తోపాటు నటుడు దినేశ్ తేజ్ దర్శించుకున్నారు.



# తెలంగాణను బీజేపీ టార్గెట్ చేసింది.. 92 లక్షల ఓట్లు తొలగించారంటూ మహేశ్ ఆరోపణలు

**హైదరాబాద్,**

మోదీ ప్రభుత్వం ఏ విధంగా వ్యవహరిస్తుందో దేశ ప్రజలు గమనిస్తున్నారని.. ఇప్పటికైనా దేశ ప్రజలు మేల్కొవాలని పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. లోక్‌భవన్ వద్ద మీడియాతో మాట్లాడుతూ.. అధికారంలో ఉండడానికి మోదీ ప్రభుత్వం కుట్రలు చేస్తోందని ఆరోపించారు. ప్రజాస్వామ్యాన్ని సీఈసీ జ్ఞానేష్ ఖూనీ చేస్తున్నారని మండిపడ్డారు. దేశంలో యథేచ్ఛగా ఓట్ చోరీ జరుగుతోందని ఆరోపణలు గుప్పించారు. తాము ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలుపుతున్నామన్నారు. బిహార్, వెస్ట్ బెంగాల్ తర్వాత తెలంగాణను బీజేపీ ప్రభుత్వం టార్గెట్ చేసిందని మహేశ్ అన్నారు. బీఆర్ఎస్ పార్టీతో బీజేపీ కుమ్మక్కై 92 లక్షల ఓట్లు తొలగించిందని ఆరోపించారు. మోదీ, అమిత్‌షా వల్ల 12 సంవత్సరాల్లో దేశ ప్రజలకు ఎంత మేలు కలిగిందో ఆలోచించాలన్నారు. సీఈసీ జ్ఞానేష్‌కుమార్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. జ్ఞానేష్‌కుమార్‌ను తొలగించే వరకు తమ ఉద్యమం ఆగదని మహేశ్ గౌడ్ స్పష్టం చేశారు.



అక్షరకలం

## గద్వాల శివారు సర్వే నంబర్లు 968,969,979,980,983, 984,985 లో ప్రభుత్వం సేకరించిన భూములకు సంబంధించిన ఇంటి స్థల పట్టాల పరిశీలన

**పట్టా పత్రాల పరిశీలనకు తుది అవకాశం**

**జోగులాంబ గద్వాల్ జిల్లా అక్షర కలం ప్రతినిధి**

అక్టోబర్ 23లోగా పత్రాలు గద్వాల్ తహసీల్దార్ కార్యాలయంలో సమర్పించాలి-- గద్వాల్ తహశీల్దార్ హరికృష్ణ జిల్లా కలెక్టర్,జోగులాంబ గద్వాల జిల్లా వారి ఆదేశాల మేరకు గద్వాల మండలం, గద్వాల గ్రామ శివారు సర్వే నంబర్లు 968, 969, 979, 980,983,984,985లో ప్రభుత్వం 2013 సంవత్సరంలో సేకరించిన భూములకు సంబంధించి జారీ చేసిన 80 చ.గజాల ఇంటి స్థల పట్టా ధృవీకరణ పత్రాల పరిశీలన, నిర్ధారణ ప్రక్రియ చేపడుతున్నట్లు గద్వాల తహశీల్దార్ హరికృష్ణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం సదరు భూముల్లో 350 పడకల ఆసుపత్రి నిర్మాణం చేపడుతున్న నేపథ్యంలో, ఈ భూములకు సంబంధించిన విషయమై గౌరవ తెలంగాణ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం, హైదరాబాద్‌లో రిట్ పిటిషన్లు దాఖలైనట్లు తెలిపారు.గౌరవ ఉన్నత న్యాయస్థానం ఆదేశాల మేరకు, దరఖాస్తుదారుల వద్ద ఉన్న ఇంటి స్థల పట్టా ధృవీకరణ పత్రాల అసలు ప్రతులను పరిశీలించి,ప్రభుత్వ రికార్డులతో సరిపోల్చి, ప్రామాణికతను నిర్ధారించి నివేదిక సమర్పించాల్సిందిగా జిల్లా కలెక్టర్ ఆదేశించినట్లు తెలిపారు.పై సర్వే నంబర్లకు సంబంధించి మొత్తం 558 మంది దరఖాస్తుదారుల్లో ఇప్పటికే 375 మంది తమ ధృవీకరణ పత్రాలను కార్యాలయంలో సమర్పించినట్లు తెలిపారు. మిగిలిన 183 మంది దరఖాస్తుదారులు తమ పట్టా ధృవీకరణ పత్రాల అసలు ప్రతులతో పాటు,సంబంధిత ఇతర పత్రాలు ఏవైనా ఉంటే వాటిని 23-10-2026లోగా గద్వాల తహశీల్దార్ కార్యాలయంలో తప్పనిసరిగా సమర్పించాలని సూచించారు.నిర్దేశిత గడువులోగా పత్రాలు సమర్పించని పక్షంలో, కార్యాలయంలో అందుబాటులో ఉన్న ప్రభుత్వ రికార్డుల ఆధారంగా తదుపరి చర్యల నిమిత్తం జిల్లా కలెక్టర్‌కు నివేదిక సమర్పించనున్నట్లు తహశీల్దార్ హరికృష్ణ స్పష్టం చేశారు.




## జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఉమ్మడి జిల్లా రిజిస్ట్రార్ సందీప్ కుమార్

**వృత్తిపట్ల అంకితభావంతో పనిచేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి -- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**



**సంగారెడ్డి ప్రతినిధి,అక్షరకలం..**

ఉమ్మడి జిల్లా రిజిస్ట్రార్‌గా నూతనంగా నియమితులైన సందీప్ కుమార్ గురువారం జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌ను కలెక్టరేట్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ఉమ్మడి జిల్లా రిజిస్ట్రార్‌గా బాధ్యతలు స్వీకరించిన సందీప్ కుమార్‌కు అభినందనలు తెలిపారు. కొత్త బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ, వృత్తిపట్ల అంకితభావంతో పనిచేయాలని సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ, రిజిస్ట్రేషన్ శాఖకు సంబంధించిన సేవలను పారదర్శకంగా, నిబంధనల ప్రకారం వేగవంతంగా అందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కలెక్టర్ సూచించారు.

## రూ.16.90 లక్షలతో సదరం కేంద్రం ప్రత్యేక భవనం ప్రారంభం

**గద్వాల టౌన్ అక్షరకలం:**

గద్వాల జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో రూ.16.90 లక్షల వ్యయంతో నిర్మించిన సదరం కేంద్రం ప్రత్యేక భవనాన్ని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, అదనపు కలెక్టర్ నర్సింగ్‌రావు గురువారం ప్రారంభించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ పుష్పగుచ్ఛంతో ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు. రిబ్బన్ కట్ చేసి భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే అనంతరం సదరం కేంద్రాన్ని పరిశీలించారు. దివ్యాంగులు సదరం పరీక్షల కోసం వచ్చినప్పుడు వేచి ఉండేందుకు ప్రత్యేక వెయిటింగ్ హాల్‌తో పాటు అవసరమైన సౌకర్యాలను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. అర్హులైన దివ్యాంగులకు సదరం సర్టిఫికెట్లు జారీ చేయాలని, నిజమైన



దివ్యాంగులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరీక్షలు నిర్వహించాలని అధికారులను సూచించారు. వైద్యులు సదరం కేంద్రంలో అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ తుమ్మల విజయలక్ష్మి, నరసింహులు యాదవ్, వైస్ చైర్మన్ శంకర్, జంబు రామన్‌గౌడ్, గడ్డం కృష్ణారెడ్డి, కౌన్సిలర్లు, ఎంపీపీ విజయ్, సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్, మాజీ కౌన్సిలర్లు, నాయకులు, వైద్యులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు నాణ్యమైన విద్యా అవకాశాలు కల్పించాలి.....

**- ప్రత్యేక అవసరాలు గల పిల్లల తల్లిదండ్రుల సమావేశంలో... - జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్.....**

**మెదక్, అక్టోబర్ 08(అక్షర కలం)**

జిల్లా విద్యాశాఖ, సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో ప్రత్యేక అవసరాలు గల పిల్లల తల్లిదండ్రుల సమావేశం మెదక్‌లోని శ్రీ సాయి బాలాజీ గార్డెన్స్లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ, ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ప్రభుత్వం అనేక రకాల సదుపాయాలను అందిస్తోందని తెలిపారు. అలిమకో క్యాంపుల ద్వారా అవసరమైన ఉపకరణాలను అందిస్తున్నామని, అలాగే ఎస్కార్ట్ అలవెన్స్, రీడర్ అలవెన్స్, ట్రాన్స్‌పోర్ట్ అలవెన్స్ వంటి సహాయాలను అందిస్తున్నామని చెప్పారు. మెదక్ జిల్లాలోని 21




భవిత కేంద్రాల్లో 194 మంది ప్రత్యేక అవసరాలు గల పిల్లలు విద్యను అభ్యసిస్తున్నారని తెలిపారు. సాధారణ పాఠశాలకు వెళ్లలేని పిల్లలకు భవిత కేంద్రాల్లో అవసరమైన విద్యా సౌకర్యాలు కల్పిస్తున్నామని, ఐ ఈ ఆర్ పి లు వారికి విద్యాబోధన చేస్తున్నారని పేర్కొన్నారు. భవిత కేంద్రానికి కూడా రాలేని పిల్లల కోసం హోమ్ బేస్డ్ ఎడ్యుకేషన్ ద్వారా ఐ ఈ ఆర్ పి లు వారి ఇళ్లకు వెళ్లి విద్యాబోధన చేస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం 63 మంది పిల్లలకు ఈ విధంగా విద్య అందిస్తున్నట్లు చెప్పారు. భవిత కేంద్రాల్లో విద్యను అభ్యసించిన వారిలో ఇప్పటివరకు 46 మంది పిల్లలను తిరిగి సాధారణ పాఠశాలల్లోకి (మెయిన్‌స్ట్రీమింగ్) తీసుకువచ్చినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రత్యేక అవసరాలు గల పిల్లల కోసం జిల్లాలోని భవిత కేంద్రాల నిర్వహణకు గత సంవత్సరం ప్రభుత్వం రూ.1.06 కోట్లు మంజూరు చేసిందని తెలిపారు. ఈ నిధులతో జిల్లాలోని భవిత కేంద్రాల్లో అవసరమైన సౌకర్యాలు కల్పిస్తున్నామని చెప్పారు. ఈ సమావేశం ప్రధాన ఉద్దేశం ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించడంతో పాటు, తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల ఓర్పుతో వ్యవహరించడం, వారికి అవసరమైన సహకారం అందించడం, వారి ప్రతిభను గుర్తించి ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు కృషి చేయాల్సిన బాధ్యతను వివరించడం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రాజు, ఏ ఎం ఓ సుదర్శన్ మూర్తి , ఐ ఈ, సీఎంఓ రాజు, ఏ ఎస్ ఓ నవీన్, మురళీమోహన్, మెదక్ ఎంఈఓ శంకర్, జిల్లాలోని ప్రత్యేక విద్యా ఉపాధ్యాయులు, ఐ ఈ ఆర్ పి లు , జిల్లా విద్యాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రుల అభివృద్ధిలో సి ఎస్ ఆర్ కార్యక్రమాల పాత్ర ఎంతో కీలకమైంది :

**జి జి హెచ్ మహేశ్వరం సూపరిండెంట్ డాక్టర్ బి. నాగేందర్, కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్ జోనల్ అధికారి లక్ష్మణ్ గూడా :**

**హైదరాబాద్ కరస్పొండెంట్,( అక్షర కలం, అక్టోబర్ 8,)**

ప్రభుత్వ ఆసుపత్రుల అభివృద్ధిలో కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ ( సి ఎస్ ఆర్ ) యొక్క పాత్ర ఎంతో కీలకమని జిజిహెచ్ మహేశ్వరం ఆసుపత్రి సూపరిండెంట్ బి నాగేందర్, మరియు కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్ జోనల్ అధికారి లక్ష్మణ్ గూడా లు పేర్కొన్నారు. గురువారం నాడు జిజిహెచ్ మహేశ్వరం ఆసుపత్రిలో కెనరా బ్యాంక్ మరియు కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో సి ఎస్ ఆర్ ద్వారా 20 లక్షలు విలువచేసే అత్యాధునిక అల్ట్రాసౌండ్ యంత్రమును జిజిహెచ్ మహేశ్వరం ఆసుపత్రికి విరాళంగా అందజేశారు. జి జి హెచ్ మహేశ్వరం సూపరిండెంట్ డాక్టర్ బి నాగేందర్ మరియు రేడియాలజీ విభాగాధిపతి డాక్టర్ అశ్విని జ్యోతి గార్ల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమ ప్రిసైడర్ గా అసిస్టెంట్ సివిల్ సర్జన్ డాక్టర్ సంధ్య గారు వ్యవహరించారు. ఈ కార్యక్రమానికి కెల్ఫిన్ హోమ్స్ లిమిటెడ్ జోనల్ అధికారి లక్ష్మణ్ గూడా ముఖ్యఅతిథిగా హాజరై అత్యాధునికమైన






అల్ట్రాసౌండ్ స్కానింగ్ యంత్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ గూడా మాట్లాడుతూ, సి ఎస్ ఆర్ ఫండ్ ద్వారా కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్ సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా అనేక ఆసుపత్రులకు రోగుల వైద్యానికి అవసరమవు వైద్య పరికరాలను, యంత్రాలను విరాళంగా పంపిణీ చేశామన్నారు. జి జి హెచ్ మహేశ్వరం ఆసుపత్రి లో ఇప్పటికే ఒక అల్ట్రాసౌండ్ యంత్రం ప్రస్తుతం ఆసుపత్రి తాకిడికి రోగులకు సరిపోవడం లేదని తెలిసి సి ఎస్ ఆర్ కింద కెనరా బ్యాంక్ మరియు కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ఈ యొక్క అల్ట్రాసౌండ్ స్కానింగ్ ఎంతమును ఇక్కడ విరాళంగా ఇవ్వడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఇక్కడి రోగుల అసౌకర్యాలను దృష్టిలో ఉంచుకొని జి జి హెచ్ ఆసుపత్రి వైద్యాధికారులు తమ దృష్టికి తీసుకురావడంతో ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. రోగుల తాకిడి అధికంగా ఉన్న ఈ ఆసుపత్రికి మరేదైనా సహకారం తమ సంస్థ నుండి అందించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. జిజిహెచ్ మహేశ్వరం ఆసుపత్రి ఎంతో పరిశుభ్రంగా నిర్వహిస్తున్న అధికారులకు ఆయన అభినందించారు. అనంతరం జి జి హెచ్ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ బి నాగేందర్ గారు మాట్లాడుతూ, ప్రస్తుతం జిజిహెచ్ మహేశ్వరం ఆసుపత్రిలో రోజురోజుకు రోగుల తాకిడి అధికమవుతున్న సమయంలో కెన్ ఫిన్ హోమ్స్ జోనల్ అధికారి లక్ష్మణ్ గూడాను, అదేవిధంగా కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్ ఎల్బీనగర్ బ్రాంచ్ మేనేజర్ ఎర్రబెల్లి విక్రాంత్ గార్లు అందించిన సహకారాన్ని సభాముఖంగా అభినందించారు. ఈ యొక్క అత్యధిక అల్ట్రాసౌండ్ యంత్రం వల్ల పేద గర్భిణీల స్త్రీలకు, చిన్నపిల్లలకు అవసరమయ్యే ఈ స్కానింగ్ యంత్రము ఎంతో ఉపయోగపడుతుందన్నారు. అనంతరం వైద్యాధికారులు అందరూ కలిసి విరాళంగా అందించిన కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్ జోనల్ అధికారి లక్ష్మణ్ గూడా గారిని, ఎల్బీనగర్ బ్రాంచ్ మేనేజర్ ఎర్రబెల్లి విక్రాంత్ గారిని సభాముఖంగా సన్మానించి అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో జి జి హెచ్ మహేశ్వరం ఆసుపత్రికి చెందిన రేడియాలజీ విభాగాధిపతి డాక్టర్ అశ్విని జ్యోతి, సి ఎస్ ఆర్ ఎమ్ ఓ డాక్టర్ దామోదర్, అసిస్టెంట్ సివిల్ సర్జన్ డాక్టర్ సంధ్య,

హెచ్ ఓ డి అనిల్ కుమార్, లతో పాటు జి జి హెచ్ మహేశ్వరం ఆసుపత్రికి సంబంధించిన అన్ని విభాగాల హెచ్ ఓ డి ఓ లు, అసోసియేట్ ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, నర్సింగ్ సూపరింటెండెంట్ లు పాల్గొన్నారు. ఇంకా కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్ సంస్థకు చెందిన చీఫ్ మేనేజర్ ఆదినారాయణ, మేనేజర్ సాయి తేజ రెడ్డి, ఉదయ్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

## క్షయ వ్యాధి నిర్మూలనకు సమష్టిగా కృషి చేయాలి.....

**- 2030 నాటికి టీబీ రహిత భారత్ సాధనే లక్ష్యం....**

**- జిల్లా రెవెన్యూ అధికారి అంబదాస్ రాజేశ్వర్.....**

**మెదక్, అక్టోబర్ 08(అక్షర కలం)**

క్షయ వ్యాధి నిర్మూలనకు అందరం సమిష్టిగా కృషి చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి అన్నారు. గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల సమావేశ మందిరంలో టి.బి. ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి అంబదాస్ రాజేశ్వర్ మాట్లాడుతూ 2030 నాటికి దేశంలో టి.బి. (క్షయవ్యాధి)ని పూర్తిగా నిర్మూలించాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన టి.బి. ముక్త్ భారత్ అభియాన్ లో భాగంగా జోష్ టీమ్‌లను ఏర్పాటు చేసి, క్షేత్రస్థాయిలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. క్షయ వ్యాధి నిర్మూలనలో భాగంగా వార్డు, మండల స్థాయిలో జాయింట్ స్క్వాడ్ ఫర్ హెల్త్ బృందాలను ఏర్పాటు చేసి, ప్రజలకు వ్యాధిపై అవగాహన కల్పించడంతో పాటు అనుమానితులకు వైద్య పరీక్షలు నిర్వహించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని,

జిల్లాలో ఇప్పటికే 13 టి.బి. ముక్త్ గ్రామ పంచాయతీలను గుర్తించడం జరిగిందని తెలిపారు. టి.బి. వ్యాధి బ్యాక్టీరియా ద్వారా వ్యాప్తి చెందే అంటువ్యాధి అని, దగ్గు, తుమ్ముల ద్వారా ఇతరులకు సోకే అవకాశం ఉంటుందని తెలిపారు. సాయంత్రం వేళల్లో జ్వరం రావడం, ఆకలి తగ్గడం, బరువు తగ్గడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. ముఖ్యంగా షుగర్, బి.పి. ఉన్నవారు, పొగతాగే అలవాటు ఉన్నవారు, రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్నవారు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, గ్రామాలలో నిర్వహించే వైద్య శిబిరాల వివరాలను ప్రజలకు ముందుగానే తెలియజేసి,




అనుమానితులు పరీక్షలు చేయించుకునేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ప్రస్తుతం 215 యాక్టివ్ టి.బి. కేసులు ఉన్నాయని, టి బి. రోగులకు ప్రతి నెలా వైద్య సిబ్బంది వారి ఇళ్లకు వెళ్లి మందులు అందించడంతో పాటు అవసరమైన వైద్య సేవలను అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం ద్వారా క్షయ వ్యాధి రోగులకు పోషకాహారం కోసం నిక్షయ్ పోషణ యోజన క్రింద నెలకు 1 వేయి రూపాయలు పోషణ భత్యం పూర్తి చికిత్స కాలం అందించడం జరుగుతుందని తెలిపారు. నిక్షయ్ మిత్ర కార్యక్రమం ద్వారా క్షయ రోగులను దత్తత తీసుకుని వారికి అవసరమైన పోషకాహారాన్ని అందించాలని, క్రమం తప్పకుండా మందులు తీసుకోవడం ద్వారా వ్యాధిని పూర్తిగా నయం చేసుకోవచ్చని తెలిపారు. సాధారణంగా వైద్యుల సూచన మేరకు నిర్దేశిత కాలం పాటు మందులను క్రమం తప్పకుండా వినియోగించాలని సూచించారు. టి.బి. రోగులను దూరం పెట్టకుండా వారికి మానసిక ధైర్యం కల్పించాలని, వ్యాధి నియంత్రణకు పాటించవలసిన జాగ్రత్తలు, నియమాలపై అవగాహన కల్పించాలని సూచించారు. మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, ఇతర సిబ్బంది ఒక్కొక్కరు ఒక టి.బి. రోగిని దత్తత తీసుకుని వారి ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని తెలిపారు. దేశ వ్యాప్తంగా టి.బి. ముక్త్ భారత్ అభియాన్ ద్వారా జోష్ టీమ్‌లను ఏర్పాటు చేసి వ్యాధి నిర్మూలనకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. గ్రామస్థాయిలో సర్పంచులు, పంచాయతీ అధికారులు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, ఎఎన్ఎంలు సమన్వయంతో పని చేసి టి.బి. నిర్మూలనకు కృషి చేయాలని, రోగులను దూరంగా ఉంచకుండా వారికి అవసరమైన సహకారం, మానసిక ధైర్యం అందించాలని సూచించారు. టి.బి. నిర్మూలనపై విస్తృత ప్రచారం నిర్వహించేందుకు మీడియా సహకారం తీసుకోవాలని తెలిపారు. టిబి నివారణ సంబంధించిన సమాచారం టోల్ ఫ్రీ నెంబర్ 1800-11-6666 ద్వారా అందించడం జరుగుతుందని తెలిపారు.అనంతరం టి.బి. ముక్త్ భారత్ అభియాన్‌ను విజయవంతం చేసి, టి.బి. నిర్మూలనకు తమ వంతు కృషి చేస్తామని అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు, ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, ఎన్.సి.సి., మై భారత్ క్యాడెట్లు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రంలో ఘనంగా ‘పోషణ మాసం’ వేడుకలు. గర్భిణులకు సామూహిక శ్రీమంతాలు

**వీణవంక, అక్టోబర్ 8 ( అక్షర కలం ):**

?వీణవంక మండల పరిధిలోని స్థానిక అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం 9వ జాతీయ పోషణ మాసం పోషణ్ అభియాన్ కార్యక్రమాన్ని అత్యంత ఉత్సాహంగా, ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన గర్భిణీ స్త్రీలకు సంప్రదాయబద్ధంగా సామూహిక శ్రీమంతాల కార్యక్రమం జరిపారు. ముఖ్యఅతిథిగా సూపర్వైజర్ పద్మ పాల్గొని ?ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గర్భధారణ సమయంలో మహిళలు సంపూర్ణ ఆరోగ్యంతో ఉండేందుకు పౌష్టికాహారం తీసుకోవడం ఎంతో అవసరమని తెలిపారు. రోజువారీ ఆహారంలో ఆకుకూరలు, పప్పుధాన్యాలు, గుడ్లు, పాలు, తాజా పండ్లు తప్పనిసరిగా ఉండేలా చూసుకోవాలని సూచించారు. ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహారాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సరైన పోషణతోనే రక్తహీనతను నివారించవచ్చని, తద్వారా ఆరోగ్యకరమైన శిశువు జన్మిస్తుందని పేర్కొన్నారు. ?ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు అన్నపూర్ణ,వినోద, శ్రావణి, సరితల,ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, గర్భిణీలు, బాలింతలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## అక్రమ ఇసుక రవాణా చేస్తున్న రెండు టిప్పర్ల పట్టివేత ;

**నారాయణపేట, అక్టోబర్,08, అక్షర కలం;**

ధన్వాడ, అక్టోబర్ 8: ధన్వాడ పోలీస్‌స్టేషన్ పరిధిలో అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తున్న రెండు టిప్పర్లను పోలీసులు పట్టుకున్నారు. మగనూరు మండలం వంగూరు గ్రామానికి చెందిన బొంగడి లింగప్పకు చెందిన టిప్పర్లలో ఇసుకను తరలిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ధన్వాడ శివారులో టిప్పర్లను స్వాధీనం చేసుకున్న పోలీసులు, సంబంధిత వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఎస్ఐ ఎస్. కృష్ణంరాజు ఆధ్వర్యంలో ఈ చర్యలు చేపట్టినట్లు తెలిపారు. జిల్లాలో



అక్రమ ఇసుక రవాణా, నిల్వలు, తరలింపుపై ని ం నిఘా కొనసాగుతుందని ఎస్ఐ చెప్పారు. నిబంధనలు ఉల్లంఘించి ఇసుకను రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

# అనుభవమే గొప్ప ఆస్తి

సీఎం, పీఎంగా 25 ఏళ్ల అధికార ప్రస్థానం పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రధాని మోదీ తన రాజకీయ జీవితం, వ్యక్తిగత అనుభవాలు పంచుకున్నారు. ఈ సందర్భంగా బుధవారం దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ, తన జీవితంలోని ప్రతి క్షణం, ప్రతి సంఘటన తనకు ఎన్నో విలువైన పాఠాలు నేర్పించాయని తెలిపారు. సాధించిన ప్రతి విజయం తనను మరింత ఉన్నత లక్ష్యాల వైపు నడిపించిందని అన్నారు. ప్రధాని మోదీ మాట్లాడుతూ, “దేశం నాకు ఎంతో ఇచ్చింది, కాబట్టి దేశం పట్ల నా బాధ్యత చాలా ఎక్కువ ఉంది. నాపై ప్రజలకే అత్యధిక హక్కు ఉంది. ఈ 25 ఏళ్ల అనుభవమే నా గొప్ప ఆస్తి. ఈ ఆస్తి మోదీకి కాదు, దేశానికి చెందుతుంది. మాతృభూమిలోని ప్రతి బిడ్డకు దానిపై హక్కు ఉంది” అని అన్నారు. తన చిన్నతనం రోజులను గుర్తుచేసుకుంటూ, గుజరాత్‌లోని వడ్నగర్‌ను ప్రస్తావించారు ప్రధాని మోదీ. తాను ఎప్పుడూ పాఠశాలకు అందరికంటే ముందుగా వచ్చే విద్యార్థులలో ఒకడినని తెలిపారు. నేర్చుకోవాలనే తపన తన జీవితంలో ఒక భాగమని, నేటికీ తాను ఎప్పుడూ ఒక విద్యార్థిగానే భావిస్తానని పేర్కొన్నారు. తన చదువు, నేర్చుకునే తపన ఎన్నటికీ తగ్గకూడదని దేవుడిని ప్రార్థించినట్లు వెల్లడించారు. జీవితంలో ఎదురైన కష్టాల నుంచి తాను ఎంతో నేర్చుకున్నానని చెబుతూ, “నన్ను కించపరిచిన వారు నాకు కోసం తిరిగి నిలబడటం నేర్పించారు. నన్ను వ్యతిరేకించిన వారు ప్రజాస్వామ్య శక్తిని నేర్పించారు. ప్రతి సంక్షోభం నా సహనానికి ఒక పరీక్షగా నిలిచింది” అని అన్నారు. బాధ్యతలను ఒక లక్ష్యంగా మార్చుకున్నామని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. కార్యాచరణే తన మతమని, భగవద్గీత బోధించిన ‘కర్మణ్యే వాధికారస్తే’ మార్గంలోనే నడుస్తున్నానని చెప్పారు. తాను ఎప్పుడూ కీర్తి ప్రతిష్టల గురించి పట్టించుకోలేదని, కేవలం దేశం కోసం పని చేయడమే తన కర్తవ్యమని ఆయన స్పష్టం చేశారు. 25 ఏళ్లు పూర్తి చేసుకున్న ప్రధాని నరేంద్ర మోదీ దేశ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. పాతికేళ్ల పాటు ప్రభుత్వం అధినేతగా కొనసాగుతానని తాను అసలు ఊహించలేదని, తన కెరీర్ ఇలా సాగుతుందని అసలు ఊహించలేదు అన్నారు. “దేశం నాకు చాలా ఇచ్చింది. అందుకే దేశం పట్ల నా బాధ్యత అందరికంటే ఎక్కువగా ఉంటుంది. భారత్‌లోని ప్రతి పౌరుడికీ నాపై అత్యంత హక్కు ఉందని నేను హృదయపూర్వకంగా నమ్ముతున్నాను” అన్నారు. ప్రధానమంత్రి మాట్లాడుతూ, “నేను దేశప్రజలందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నాను. 7 అక్టోబర్ 2001న గుజరాత్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసినప్పుడు, ఎప్పటికైనా ఈ ఘట్టం వస్తుందని అనుకోలేదు. ఈరోజు ప్రభుత్వ అధినేతగా నిరంతరం సేవ చేస్తూ నేను 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్నాను. ఇది ప్రజల నిరంతర ఆశీర్వాదాల ఫలితం. బీజేపీ, ఎన్డీఏ, ప్రజాస్వామ్యం పట్ల గౌరవం ఉన్న రాజకీయ సహచరులందరికీ నేను కృతజ్ఞతలు తెలుపుతున్నాను. నేను దేశ ప్రజల పాదాలకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను” అన్నారు. మరోవైపు 25 ఏళ్ల సుదీర్ఘ కాలంపాటు ప్రభుత్వ అధినేతగా పనిచేసిన ప్రధాని మోదీ నాయకత్వాన్ని కేంద్ర కేబినెట్ మంగళవారం ప్రశంసించింది. తొలుత గుజరాత్ ముఖ్యమంత్రిగా, ఆ తర్వాత భారత ప్రధానమంత్రిగా ఆయన చేసిన సేవలను కొనియాడింది. ‘దేశమే ప్రథమం, పౌరుడే తొలి ప్రాధాన్యం’ అనే సూత్రంతో ముందుకు వెళుతున్నారని పేర్కొంది. విశేష జనాదరణ పొందుతూ మూడు లోక్‌సభ ఎన్నికల్లోనూ వరుసగా విజయాలు సాధించారని గుర్తు చేస్తూ, ఈ మేరకు కేంద్ర కేబినెట్ ఓ తీర్మానాన్ని ఆమోదించింది. గుజరాత్ ముఖ్యమంత్రిగా వరుసగా మూడుసార్లు సేవలందించిన సమయంలో మోదీ పలు విజయవంతమైన కార్యక్రమాలను చేపట్టారని కేబినెట్ పేర్కొంది. గుజరాత్‌లో అమలు చేసిన పథకాల స్ఫూర్తితో దేశవ్యాప్తంగా అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతూ దార్శనికతతో ముందుకు సాగుతున్నారని తెలిపింది. చిన్నతనంలో తన తల్లి ఎదుర్కొన్న ఇబ్బందికర పరిస్థితులను, దేశంలో పేదరికాన్ని స్వయంగా చూసిన అనుభవం మోదీ విధానాలపై ప్రభావం చూపిందని పేర్కొంది. ఆ అనుభవాలతో ప్రభుత్వ స్థాయిలో చర్యలు తీసుకుంటున్నారని తెలిపింది. మహిళలు, రైతులు, యువతకు అవకాశాలను విస్తరించేందుకు మోదీ ప్రభుత్వం కృషి చేస్తోందని కేబినెట్ పేర్కొంది. దేశ అభివృద్ధికి అవసరమైన సంస్కరణలను ధైర్యంగా చేపడుతున్నారని తెలిపింది. మోదీ నాయకత్వంలో మూలధన వ్యయం రూ.12 లక్షల కోట్లకు పెరిగిందని వెల్లడించింది. హైవేల విస్తరణ, రైల్వేల ఆధునికీకరణ వేగంగా జరుగుతున్నాయని పేర్కొంది. అలాగే మోదీ పాలనలో డిజిటల్ సేవల్లోనూ విప్లవాత్మక మార్పులు చోటుచేసుకున్నాయని కేబినెట్ తెలిపింది. ప్రపంచవ్యాప్తంగా అనేక సవాళ్లు, అనిశ్చిత పరిస్థితులు నెలకొన్న సమయంలోనూ తన నాయకత్వ సామర్థ్యంతో దేశాన్ని సరైన దిశలో ముందుకు తీసుకెళ్తున్నారని పేర్కొంది. అంతర్జాతీయ వేదికలపై భారత్‌కు ప్రాధాన్యం మరింత పెరుగుతోందని తెలిపింది. దేశ భద్రత విషయంలోనూ ప్రధాని మోదీ రాజీపడని వైఖరిని అవలంబిస్తున్నారని కేబినెట్ తీర్మానంలో పేర్కొంది. సర్జికల్ స్ట్రైక్స్, బాలాకోట్ వైమానిక దాడులు, ఆపరేషన్ సిందూర్ వంటి చర్యలు ఇందుకు నిదర్శనమని తెలిపింది. 2047 నాటికి సుసంపన్న, అభివృద్ధి చెందిన భారత్‌ను నిర్మించాలన్న ప్రధాని మోదీ దార్శనికతకు మద్దతుగా నిలుస్తూ తీర్మానాన్ని ఆమోదిస్తున్నట్లు కేబినెట్ వెల్లడించింది. ఇదిలా ఉండగా, ప్రధాని మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలకు ఆమోదం లభించింది. ఇంటిగ్రేటెడ్ ట్రాన్స్‌పోర్ట్, లాజిస్టిక్స్ అథారిటీ ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. రవాణా రంగంలో పరిశోధన, అభివృద్ధి ప్రాజెక్టుల పర్యవేక్షణలో ఈ సంస్థ కీలకంగా వ్యవహరించనుందని కేంద్ర ఐటీ, సమాచారశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. వివిధ మంత్రిత్వ శాఖలు, ఏజెన్సీల మధ్య సమన్వయ లోపాలను తగ్గించి మౌలిక సదుపాయాల కల్పనలో వేగం పెంచేలా ఇట్లా పనిచేస్తుందని ఆయన



వివరించారు. రూ.500 కోట్లకు పైగా వ్యయంతో చేపట్టే మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల సాంకేతిక అర్హతలను ఇట్లా మదింపు చేస్తుందని తెలిపారు. చిన్న, మధ్యతరహా పరిశ్రమల్లో ఈక్విటీ పెట్టుబడులు పెట్టేందుకు వీలుగా రూ.10 వేల కోట్లతో ప్రత్యేక నిధి ఏర్పాటు చేసే ప్రతిపాదనకూ కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ గ్రోత్ ఫండ్ ద్వారా ఎంఎస్ ఎంఈ లకు దీర్ఘకాలంలో అవసరమైన పెట్టుబడులు అందుబాటులోకి వస్తాయని అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. దీంతో చిన్న, మధ్యతరహా పరిశ్రమలు తమ వ్యాపార కార్యకలాపాలను విస్తరించుకోవడంతో పాటు నూతన సాంకేతికతను అందిపుచ్చుకునేందుకు అవకాశం కలుగుతుందని చెప్పారు. మొత్తంగా ప్రధాని మోదీ నాయకత్వంపై ప్రశంసలు కురిపిస్తూ కేబినెట్ తీర్మానం చేయడంతో పాటు రవాణా మౌలిక సదుపాయాలు, లాజిస్టిక్స్ రంగంలో సమన్వయం, ఎంఎస్ ఎంఈలకు పెట్టుబడుల లభ్యతను పెంచే కీలక నిర్ణయాలను సమావేశంలో తీసుకుంది.

# సంగారెడ్డి జిల్లాను క్షయ వ్యాధి రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి

## లిప్రతి గ్రామ పంచాయతీలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి ..అదనపు కలెక్టర్ ఆర్. పాండు.

అక్షర కలం, అందోలు ప్రతినిధి:

సంగారెడ్డి జిల్లాను క్షయ వ్యాధి రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు, యువత సమన్వయంతో పనిచేయాలని జిల్లా అదనపు కలెక్టర్ ఆర్. పాండు అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వైద్య ఆరోగ్య శాఖ, పంచాయతీరాజ్ శాఖ, ఎన్‌సీసీ, మై భారత్ వాలంటీర్లు, ఎంపీడీవోలు, సర్పంచ్‌లు తదితరులతో టీబీ ముక్త్ భారత్ అభియాన్, జోష్ ఉన్నతస్థాయి జిల్లా కమిటీ సమావేశం ఆయన అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ టీబీ వ్యాధిని ముందస్తుగా గుర్తించడం, పరీక్షలు నిర్వహించడం, సత్వర చికిత్స అందించడం వంటి కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి గ్రామంలో టీబీ లక్షణాలు, పరీక్షలు, చికిత్స, నివారణ చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. గ్రామాల్లో పారిశుధ్యం, పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. గ్రామాల్లో ఉన్న సమస్యలను గుర్తించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించేలా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. టీబీ నిర్మూలన కార్యక్రమాల్లో యువతను పెద్దఎత్తున భాగస్వాములను చేయాలని సూచించారు. ఈ సందర్భముగా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ కె. లలితాదేవి, మాట్లాడుతూ నేషనల్ ట్యూబర్క్యులోసిస్ ఎలిమినేషన్ ప్రోగ్రామ్ కింద జిల్లాలో టీబీ



వ్యాధి ముందస్తు గుర్తింపు, సత్వర చికిత్స, నివారణ, కమ్యూనిటీ భాగస్వామ్యంతో పలు కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు వివరించారు. 2026 సెప్టెంబర్ వరకు జిల్లాలో 1,750 టీబీ కేసులు నమోదయ్యాయని, బాధితులకు అవసరమైన వైద్య సేవలు అందిస్తున్నట్లు అధికారులు తెలిపారు. జిల్లాలో 7 ఫంక్షనల్ ఎక్స్‌రే యంత్రాలు అందుబాటులో ఉన్నాయని, 2026 జనవరి నుంచి సెప్టెంబర్ వరకు నిర్దేశిత లక్ష్యంలో 109 శాతం ఎక్స్‌రే వినియోగం సాధించినట్లు ఆమె వెల్లడించారు. టీబీ బాధితులకు నిక్షయ్ పోషణ్ యోజన ద్వారా వారి బ్యాంకు ఖాతాల్లో నేరుగా ఆర్థిక సహాయం అందించడంతో పాటు పోషకాహార సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. టీబీ ముక్త్ భారత్ అభియాన్ కింద జిల్లాలో క్షయ వ్యాధి ప్రమాదానికి గురైయ్యే అవకాశం ఉన్న 144 గ్రామాలను గుర్తించి, నిక్షయ్ శివిర్ క్యాంపుల ద్వారా వల్నరబుల్ జనాభాకు టీబీ స్క్రీనింగ్ నిర్వహించినట్లు ఆమె తెలిపారు. కమ్యూనిటీ భాగస్వామ్యం, అవుట్‌రీచ్, క్షేత్రస్థాయి కార్యకలాపాలను బలోపేతం చేసేందుకు బ్లాక్ స్థాయిలో ఎంపీడీవోల నేతృత్వంలో మై భారత్ వాలంటీర్లు, ఎన్‌సీసీ క్యాడెట్లతో జోష్ (జాయింట్ స్క్వాడ్ ఫర్ హెల్త్ టీబీ ముక్త్ భారత్ టీమ్స్) బృందాలను ఏర్పాటు చేసినట్లు వివరించారు. గ్రామ పంచాయతీలను టీబీ రహిత పంచాయతీలుగా ప్రకటించేందుకు నిర్దేశించిన ప్రమాణాల ఆధారంగా గోల్డ్, సిల్వర్, బ్రాంజ్ మెడల్స్ , సర్టిఫికెట్లు అందజేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా టీబీ ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా జిల్లాలో గుర్తించిన 41 టీబీ రహిత గ్రామాలకు సంబంధించిన సర్టిఫికెట్లను అదనపు కలెక్టర్ ఆర్. పాండు ఎంపీడీవోలు, సర్పంచ్‌లకు అందజేశారు. అలాగే మై భారత్ వాలంటీర్లు, ఎన్‌సీసీ విద్యార్థులకు కూడా సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా టీబీ ముక్త్ భారత్ ప్రతిజ్ఞ నిర్వహించారు. క్షయ వ్యాధి రహిత భారతదేశ నిర్మాణంలో ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, యువత భాగస్వాములై సమష్టిగా కృషి చేయాలని అదనపు కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా టి బి ప్రోగ్రాం అధికారిణి సి హెచ్. అరుణా కుమారి, జెడ్పీ సీఈఓ, జిల్లా పంచాయతీరాజ్ అధికారి, జిల్లా యువజన అధికారి, ఎన్‌సీసీ యూనిట్ కమాండర్, ఎంపీడీవోలు, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఏఓయు స్నాతకోత్సవంలో పట్టణ విద్యార్థికి బంగారు పతకం

మందమర్రి, అక్టోబర్ 08 అక్షర కలం:

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ (బిఆర్ఏఓయు) 27వ స్నాతకోత్సవంలో పట్టణానికి చెందిన మద్దెల ప్రశాంత్ బంగారు పతకం సాధించారు. ఇటీవల హైదరాబాద్ లోని విశ్వవిద్యాలయ ప్రాంగణంలోని భవనం వెంకట్రామ్



ఆడిటోరియంలో జరిగిన స్నాతకోత్సవంలో గవర్నర్ చేతుల మీదుగా ప్రశాంత్ పతకం అందుకున్నారు. పట్టణంలోని రాజన్నల వాడకు చెందిన మద్దెల విజయలక్ష్మి, దివంగత నాగయ్య యాదవ్ దంపతుల కుమారుడు ప్రశాంత్, బ్యాచిలర్ ఆఫ్ లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్ (బిఎల్ఐఎస్సి) లో అన్ని సబ్జెక్టులను ఒకేసారి పూర్తి చేసి, ప్రథమ శ్రేణిలో అత్యధిక మార్కులు సాధించినందుకు ఆయనకు బంగారు పతకం లభించింది. ప్రస్తుతం ప్రశాంత్ కేంద్ర ప్రభుత్వ శాఖలో గెజిటెడ్ అధికారి హోదాలో ఇంజనీర్ గా విధులు నిర్వహిస్తున్నారు. ఆయన తండ్రి నాగయ్య యాదవ్ సింగరేణిలో కోల్ ఫిల్లర్ గా పనిచేసేవారు. తండ్రి మరణానంతరం తల్లి విజయలక్ష్మి చిన్న దుకాణం నిర్వహిస్తూ, కుటుంబాన్ని పోషిస్తూ పిల్లలను చదివించారు. ప్రశాంత్ పెద్ద అన్నయ్య హైకోర్టు న్యాయవాదిగా, మరో అన్నయ్య హైదరాబాద్ లో పోలీస్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్నారు. సాధారణ కుటుంబ నేపథ్యం నుంచి వచ్చి వృత్తి బాధ్యతలు నిర్వహిస్తూనే ఉన్నత విద్యలో బంగారు పతకం సాధించడం యువతకు స్ఫూర్తిదాయకమని కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులు తెలిపారు.

# సిఈసి జ్ఞానేష్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలి

## రాష్ట్ర కార్మిక మైనింగ్ ఉపాధి కల్పన శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి.. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా

మందమర్రి, అక్టోబర్ 08 అక్షర కలం:

ఓట్ల తొలగింపులో జరిగిన అవకతవకలకు బాధ్యత వహిస్తూ కేంద్ర ఎన్నికల సంఘం (సిఇసి) చీఫ్ జ్ఞానేష్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలని రాష్ట్ర కార్మిక, మైనింగ్, ఉపాధి కల్పన శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి డిమాండ్ చేశారు. సిఈసి చీఫ్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేయడం తోపాటు కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీల అరెస్టుకు నిరసనగా గురువారం




తెలంగాణ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నాలు, ఆందోళనలు చేపట్టగా, పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ ధర్నా, నిరసన కార్యక్రమానికి మంత్రి వివేక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నిరసన కార్యక్రమానికి భారీగా తరలివచ్చిన కాంగ్రెస్ శ్రేణులు కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం మంత్రి వివేక్ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. సీఈసీ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని కోరుతూ రాహుల్ గాంధీ సహా పలువురు ప్రతిపక్ష ఎంపీలు ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఆందోళన చేపట్టారని, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ తదితరులను పోలీసులు అదుపులోకి తీసుకోవడాన్ని ఖండిస్తున్నామని తెలిపారు. ప్రజల ఓటు హక్కును కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ప్రజల ఓటు హక్కును కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమైనదని, ప్రజల ఓటు హక్కును దెబ్బతీసే ఎలాంటి చర్యలను సహించేది లేదన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో చెన్నూరు నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సర్పంచులు, మాజీ జెడ్పీటీసీలు, మాజీ ఎంపీటీసీలు, పట్టణ కాంగ్రెస్ కమిటీ నాయకులు, సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, మైనారిటీ విభాగం, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థుల సంక్షేమంలో భాగంగా సిఎం బ్రేక్ ఫాస్ట్ పథకం అమలు

## రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి

మందమర్రి, అక్టోబర్ 08 అక్షర కలం:

ప్రభుత్వ విద్యా సంస్థలలో చదువుతున్న విద్యార్థుల సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం సిఎం బ్రేక్ ఫాస్ట్ పథకాన్ని అమలు చేస్తుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ పాఠశాలలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి చంద్రయ్య, మండల తహశీల్దార్ సతీష్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాజేశ్వర్ లతో కలిసి సిఎం బ్రేక్ ఫాస్ట్ పథకాన్ని ప్రారంభించి విద్యార్థులతో కలిసి అల్పాహారం స్వీకరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి వివేక్



వెంకటస్వామి మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలలో చదువుతున్న విద్యార్థుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సిఎం బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని అమలు చేస్తుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలలో చదువుతున్న విద్యార్థులకు పౌష్టికాహారం అందించి, వారి ఆరోగ్యాన్ని పరిరక్షించడంతో పాటు చదువుపై మరింత శ్రద్ధ చూపేలా ప్రోత్సహించడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పౌష్టికాహారం అందించడం ద్వారా వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేయవచ్చని తెలిపారు. మందమర్రి మోడల్ స్కూల్ తెలంగాణ పబ్లిక్ స్కూల్‌గా ఎంపిక కావడం సంతోషకరమని, తాను ఎంపి గా ఉన్న సమయంలో కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు తీసుకొచ్చి మందమర్రిలో మోడల్ స్కూల్‌ను ఏర్పాటు చేయించానని తెలిపారు. విద్యార్థులు పట్టుదల, ఏకాగ్రత, క్రమశిక్షణతో చదువుకుంటే ఎంచుకున్న లక్ష్యాలను తప్పకుండా సాధించగలరని తెలిపారు. విద్యార్థులకు చిన్నతనం నుండి క్రమశిక్షణ అలవాటు చేయాలని, తద్వారా భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో నిలిచేందుకు దోహదపడుతుందని తెలిపారు. చెన్నూరు నియోజకవర్గంలో వసతి సదుపాయంతో కూడిన 2 వేల 500 విద్యార్థులకు సోమన్‌పల్లిలో 200 కోట్ల రూపాయల వ్యయంతో అత్యాధునిక సౌకర్యాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని, వచ్చే ఏడాదిలో ఈ పాఠశాలను ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ల ద్వారా యువతకు వృత్తి విద్యా కోర్సులలో శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత విద్యను అభ్యసించి ఎంచుకున్న లక్ష్యాన్ని సాధించే దిశగా కృషి చేయాలని తెలిపారు. ప్రజాపాలన ప్రభుత్వంలో విద్య, వైద్య రంగాలలో ఎలాంటి లోపాలు లేకుండా ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించి, వాటిని దశల వారీగా అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థుల అభ్యున్నతికి, ప్రభుత్వ విద్యాసంస్థల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక

# ఆట



# రెజ్లింగ్‌లో భారత్‌కు పసిడి

## వరల్డ్ ఛాంపియన్‌ను ఓడించిన అమన్

రత రెజ్లర్? అమన్ సెహ్రావత్ ఆసియా క్రీడల్లో పసిడి పతకం సాధించాడు. శనివారం జరిగిన 57 కేజీల ఫ్రీస్టైల్ రెజ్లింగ్ ఈవెంట్?లో అతడు నార్త్ కొరియా రెజ్లర్, వరల్డ్ ఛాంపియన్? హన్ చాంగ్ సంగ్?ను 11–7 తేడాతో ఓడించి స్వర్ణం పట్టేశాడు. కాగా, అతడు 2023 హాంగ్జౌ ఆసియా క్రీడల్లో ఇదే విభాగంలో బ్రాంజ్ మెడల్ దక్కించుకున్నాడు. ఇక 2024 పారిస్ ఒలింపిక్స్?లోనూ అమన్ కాంస్యం నెగ్గాడు. అలాగే ఈ విజయంతో అమన్ అరుదైన ఘనత సాధించాడు. ఆసియా క్రీడల 57 కేజీల ఫ్రీ స్టైల్ ఈవెంట్?లో స్వర్ణ పతకం నెగ్గిన భారత తొలి రెజ్లర్?గా రికార్డులకెక్కాడు. గతంలో ఏ అథ్లెట్ కూడా ఈ విభాగంలో భారత్?కు పసిడి పతకం రాలేదు. మరోవైపు రెజ్లింగ్?లోనే బ్రాంజ్ మెడల్ వచ్చే అవకాశం త్రుటిలో చేజారింది. ఇవాళ కాంస్య పతక పోరులో బరిలోకి దిగిన భారత రెజ్లర్ సాగర్ జగ్లాన్ ఓడిపోయాడు. 73 కేజీల ఫ్రీ స్టైల్ విభాగంలో సాగర్ కజకిస్థాన్?కు చెందిన? రెజ్లర్ నుర్కోజా కైపోనవ్?ను ఢీ కొట్టాడు. ఈ పోరులో 30 సెకన్లలోనే సాగర్ కిందపడిపోయి పరాజయం పాలయ్యాడు. దీంతో అతడికి కాంస్యం చేజారింది. భారత్?కు ఇది నాలుగో గోల్డ్ మెడల్ కావడం విశేషం. ఈ ఈవెంట్?కు ముందు భారత్ మహిళల వ్యక్తిగత రికర్వ్ విభాగంలో కుంకుమ్ మహోద్ పసిడి ముద్దాడింది. దక్షిణ కొరియాకు చెందిన ఓ యెజిన్‌తో జరిగిన ఫైనల్లో 5–5తో స్కోర్ సమమైనా షూట్?ఔట్?లో కంకుమ్ విజయం సాధించింది. ఆ తర్వాత కొద్ది సేపటికే గోల్ఫ్?లో మెడల్ వచ్చింది. మహిళా గోల్ఫర్? ప్రణవి ఉర్స్? స్వర్ణ పతకం అందుకుంది.ఇక పురుషుల క్రికెట్?లోనూ భారత్? జట్టు కూడా గోల్డ్ మెడల్ సాధించింది. ఫైనల్?లో పాకిస్థాన్?పై 19 పరుగుల తేడాతో శ్రేయస్ సేన నెగ్గింది. దీంతో ఆసియా క్రీడల్లో వరుసగా రెండోసారి టీమ్ఇండియా పసిడి పతకం ముద్దాడింది. 2023 హాంగ్జౌ క్రీడల్లోనూ భారత్?కు స్వర్ణం వచ్చింది. కాగా, ప్రస్తుత విజయంతో ఈ క్రీడల్లో భారత్?కు 20వ పసిడి పతకం వచ్చింది. ఓవరాల్?గా ఇప్పటిదాకా 86 పతకాలు భారత్ ఖాతాలో ఉన్నాయి. ఇందులో 26 రజతాలు, 36 కాంస్య పతకాలు ఉన్నాయి. దీంతో పతకాల పట్టికలో భారత్ ప్రస్తుతం ఐదో స్థానంలో కొనసాగుతోంది.



# పాక్‌ను చిత్తు చేసిన భారత్..

### ఆసియా క్రీడల్లో స్వర్ణం నిలబెట్టుకున్న భారత్

### 20 బంతుల్లోనే అభిషేక్ శర్మ అర్ధశతకం

ఆసియా క్రీడల క్రికెట్‌లో భారత జట్టు మరోసారి స్వర్ణ పతకాన్ని ముద్దాడింది. చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌తో జరిగిన ఫైనల్‌లో 19 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్‌లో అభిషేక్ శర్మ (61), తిలక్ వర్మ (51 నాటౌట్) మెరుపు ఇన్నింగ్స్‌లతో భారత్ 211 పరుగుల భారీ స్కోరు సాధించింది. అనంతరం భారత బౌలర్లు సమష్టిగా రాణించడంతో పాక్ 192/6 స్కోరుకే పరిమితమైంది. హసన్ నవాజ్ (96 పరుగులు) ఒంటరి పోరాటం చేసినా.. పాక్‌ను గెలిపించలేకపోయాడు. హసన్ నవాజ్ చివరి బంతికి అవుటయ్యాడు.టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన భారత్‌కు అభిషేక్ శర్మ అదిరిపోయే ఆరంభాన్ని ఇచ్చాడు. పాక్ బౌలర్లపై విరుచుకుపడుతూ కేవలం 20 బంతుల్లోనే అర్ధశతకం పూర్తి చేశాడు. దీంతో పాక్‌పై టీ20ల్లో అత్యంత వేగంగా హాఫ్ సెంచరీ చేసిన భారత ఆటగాడిగా రికార్డు సృష్టించాడు. గతంలో 2025లో దుబాయ్‌లో 24 బంతుల్లో సాధించిన తన రికార్డునే అధిగమించాడు. అభిషేక్ 28 బంతుల్లో 61 పరుగులు చేశాడు. ఇందులో మూడు ఫోర్లు, ఏడు సిక్సర్లు ఉన్నాయి. ఆ తర్వాత తిలక్ వర్మ తనదైన శైలిలో చెలరేగాడు. కేవలం 21 బంతుల్లోనే అర్ధశతకం సాధించాడు. శివమ్ దూబేతో కలిసి ఆరో వికెట్‌కు 62 పరుగులు జోడించాడు. దీంతో భారత్ 20 ఓవర్లలో ఆరు వికెట్ల నష్టానికి 211 పరుగులు చేసింది. 212 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన పాక్‌కు హసన్ నవాజ్ అండగా నిలిచాడు. భారత బౌలర్లను ధీటుగా ఎదుర్కొంటూ 51 బంతుల్లోనే 96 పరుగులు చేశాడు. సైమ్ అయూబ్ (29) మినహా మిగతా బ్యాటర్లు పెద్దగా రాణించలేకపోయారు. భారత స్పిన్నర్లు వాషింగ్టన్ సుందర్, అక్షర్ పటేల్ చెరో రెండు వికెట్లు తీసి పాక్ పరుగుల వేగానికి అడ్డుకట్ట వేశారు. చివర్లో శివమ్ దూబే కూడా రెండు వికెట్లు పడగొట్టడంతో పాక్ 20 ఓవర్లలో లక్ష్యానికి 19 పరుగుల దూరంలో నిలిచిపోయింది. దీంతో భారత్ స్వర్ణ పతకాన్ని నిలబెట్టుకుంది. ఆసియా క్రీడల క్రికెట్లో మహిళల స్వర్ణం కూడా భారత్ ఖాతాలో చేరడం తెలిసిందే.

# విండీస్ ముందు భారీ లక్ష్యం!

వెస్టిండీస్‌తో ఆఖరి వన్డేలో టీమిండియా 352 పరుగుల భారీ లక్ష్యాన్ని నమోదు చేసింది. కేఎల్ రాహుల్(87 బంతుల్లో 10 ఫోర్లు, 6 సిక్సలతో 129 నాటౌట్) అజేయ శతకంతో కదం తొక్కడంతో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ 50 ఓవర్లలో 7 వికెట్లకు 351 పరుగులు చేసింది. రోహిత్ శర్మ(85 బంతుల్లో 10 ఫోర్లు, 3 సిక్స్‌లతో 92) తృటిలో సెంచరీ చేజార్చుకున్నాడు.రుతురాజ్ గైక్వాడ్(69 బంతుల్లో ఫోర్, 4 సిక్స్‌లతో 57) హాఫ్ సెంచరీతో రాణించగా.. నమన్ ధీర్(21 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లతో 30) పర్వాలేదనిపించాడు. వెస్టిండీస్ బౌలర్లలో జైడెన్ సీల్స్(3/62) మూడు వికెట్లు తీయగా.. కీమో పాల్(2/71) రెండు వికెట్లు పడగొట్టాడు. గుడకేష్ మోతీ ఒక వికెట్ తీసాడు.టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన భారత్‌కు ఆదిలోనే గట్టి షాక్ తగిలింది. జైడెన్ సీల్స్ వేసిన మూడో ఓవర్‌లో కెప్టెన్ శుభ్‌మన్ గిల్(1), విరాట్ కోహ్లీ(0) వరుస బంతుల్లో పెవిలియన్ చేరారు. గిల్ క్యాచ్ ఔట్ కాగా.. విరాట్ కోహ్లీ క్లీన్ బౌల్డ్ అయ్యాడు. దాంతో భారత్ 4 పరుగులకే 2 వికెట్లు కోల్పోయింది. ఈ పరిస్థితుల్లో రోహిత్ శర్మ, రుతురాజ్ గైక్వాడ్ జట్టును ఆదుకున్నారు. ఆచితూచి ఆడిన ఈ జోడీ తొలి పవర్ ప్లేలో 2 వికెట్లకు 28 పరుగులే చేసింది. పవర్ ప్లే అనంతరం రోహిత్ శర్మ దూకుగా ఆడాడు. ఈ క్రమంలో అతను 58 బంతుల్లో హాఫ్ సెంచరీ సాధించాడు. రుతురాజ్ గైక్వాడ్ కూడా బ్యాట్ ఝులిపించడంతో భారత్ 19.5 ఓవర్లలో 100 పరుగులు చేసింది.రుతురాజ్ గైక్వాడ్ 64 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకోగా.. రోహిత్ శర్మ సెంచరీ దిశగా సాగాడు. అయితే 92 పరుగుల వద్ద భారీ సిక్సర్ బాదే ప్రయత్నం చేసిన రోహిత్ శర్మ క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగి శతకాన్ని చేజార్చుకున్నాడు. కాసేపు నిదానంగా ఆడి ఉంటే హిట్ మ్యాన్ సెంచరీ పూర్తయ్యేది. కానీ కీమో పాల్ ఊరించే బౌన్సర్‌తో బోల్తా కొట్టించాడు. దాంతో మూడో వికెట్‌కు నమోదైన 137 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. రోహిత్ ఔటైన వెంటనే రుతురాజ్ గైక్వాడ్ కూడా క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగాడు. క్రీజులోకి వచ్చిన కేఎల్ రాహుల్, నమన్ ధీర్ దూకుడుగా ఆడారు. విండీస్ బౌలర్లపై విరుచుకుపడ్డారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక



# సినిమా

CINEMA




# అక్టోబర్ 9న హనుమాన్ అంశ్ తెలుగు ట్రైలర్

చిన్న సినిమాగా వచ్చి బాక్సాఫీస్ వద్ద హిస్టరీ క్రియేట్ చేసిన చిత్రం ‘ హనుమాన్ అంశ్ ’. కేవలం రూ.2కోట్లతో తీసిన హనుమాన్ అంశ్ హిందీలో రూ.400 కోట్లకు పైగా కలెక్షన్లు సాధించి సంచలనం సృష్టించింది. ఇప్పుడీ సినిమా తెలుగు ప్రేక్షకులను అలరించడానికి రెడీ అయింది. అక్టోబర్ 9న థియేటర్లలో రిలీజ్ కానుంది. ప్రచారంలో భాగంగా తాజాగా తెలుగు ట్రైలర్ రిలీజ్ అయింది.ఆధ్యాత్మిక గురువు నీమ్ కరోలి బాబా జీవితం ఆధారంగా ‘హనుమాన్ అంశ్’ సినిమా తెరకెక్కింది. ఇందులో శోభిత్ శ్రీవాత్సవ ప్రధాన పాత్ర పోషించారు. చందన్ ఆనంద్, పూర్ణిమ తివారి ఇతర కీలక పాత్రల్లో నటించారు. విశాల్ చతుర్వేది దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని త్రివిక్రమ్ శ్రీనివాస్ తెలుగులో రిలీజ్ చేయాలని భావించారు. కానీ చివరి నిమిషంలో ఆయన వెనక్కి తగ్గడంతో, ఓవర్ సీస్ లో రిలీజ్ చేసిన హోంబలే ఫిల్మ్స్..ఈ చిత్రాన్ని తెలుగులో విడుదల చేయడానికి ముందుకొచ్చింది. హిందీలో ప్రభంజనం సృష్టించిన ఈ సినిమా తెలుగు ప్రేక్షకులను ఏ మేరకు అలరిస్తుందో చూడాలి.

# అక్టోబర్ 15న ‘జైలర్ 2’

సూపర్‌స్టార్ ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న ‘జైలర్ 2’ సినిమా మరో పది రోజుల్లో థియేటర్లలోకి రానుంది. రజనీకాంత్ కథానాయకుడిగా దర్శకుడు నెల్సన్ దిలీప్‌కుమార్ తెరకెక్కిస్తున్న మూవీ ఇది. బ్లాక్ బస్టర్ ‘జైలర్’ సీక్వెల్ గా రూపొందుతోంది. దసరా కానుకగా అక్టోబర్ 15న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది. ఇప్పటికే రిలీజైన ప్రమోషనల్ కంటెంట్ సినిమాపై భారీ అంచనాలు క్రియేట్ చేసింది. తాజాగా మేకర్స్ ట్రైలర్ ను లాంచ్ చేశారు. ‘జైలర్’ కథ ఎక్కడ ముగిసిందో అక్కడి నుంచే ‘జైలర్ 2’ కథ ప్రారంభం అవుతుంది. మొదటి భాగానికి మించి ఉండేలా, భారీ స్థాయిలో స్టార్ కాస్టింగ్ తో ఈ సీక్వెల్ రూపొందించారు. ఇందులో టైగర్ ముత్తువేల్ పాండియన్ గా రజనీకాంత్ తిరిగొచ్చారు. ఆయన భార్యగా రమ్యకృష్ణ, కోడలిగా మిర్నా కనిపించారు. మిథున్ చక్రవర్తి, విద్యాబాలన్, ఎస్జే సూర్య, సూరజ్ వెంజరమూడు, అన్నా రాజన్, యోగిబాబు, జతిన్ శర్మ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. మోహన్ లాల్, శివ రాజ్ కుమార్, హృతిక్ రోషన్, విజయ్ సేతుపతి, జాకీ ష్రాఫ్ స్పెషల్ క్యామియో రోల్స్ చేశారు. సన్ పిక్చర్స్ బ్యానర్ పై కళానిధి మారన్ భారీ బడ్జెట్ తో ‘జైలర్ 2’ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. అనిరుధ్ సంగీతం సమకూర్చగా.. విజయ్ కార్తీక్ కన్నన్ సినిమాటోగ్రఫీ నిర్వహించారు. నిర్మల్ ఎడిటింగ్ చేశారు. సితార ఎంటర్టైన్మెంట్స్ ఈ చిత్రాన్ని తెలుగులో రిలీజ్ చేస్తోంది.

# చేతులెత్తి వేడుకుంటున్నా.. నా పేరు వాడొద్దు

సినీ నిర్మాత, నటుడు బండ్ల గణేష్ పేరు మరోసారి సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. గత కొన్ని రోజులుగా ఆయనకు రాజకీయంగా కీలక పదవి దక్కబోతోందంటూ సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. ఈ ప్రచారంపై బండ్ల గణేష్ తాజాగా స్పందించారు. తన పేరు ఉపయోగించి లేనిపోని ప్రచారాలు చేయొద్దని, వాటి వల్ల తన వ్యక్తిగత జీవితానికి ఇబ్బందులు కలుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తనకు ఎలాంటి పదవులు, హోదాలపై ఆసక్తి లేదని స్పష్టం చేశారు. తాజాగా ఆయన చేసిన పోస్టు చర్చనీయాంశంగా మారింది. బండ్ల గణేష్ తన పోస్టులో.. ‘దయచేసి మీ టైమ్‌పాస్ కోసం నా పేరు వాడి, నా జీవితానికి అన్యాయం చేయొద్దని చేతులెత్తి నమస్కరిస్తున్నాను’ అంటూ విజ్ఞప్తి చేశారు. తనకు ఎలాంటి పదవులు, హోదాల మీద వ్యామోహం కానీ, ఆశ కానీ లేదని తేల్చి చెప్పారు. అంతేకాదు.. లేనిపోని విషయాలు మాట్లాడి తన పేరును ఉపయోగించడం ద్వారా తనకు ఇబ్బందులు కలిగించొద్దని కోరారు. తన పరిస్థితిని అర్థం చేసుకుని, తన పేరు ఉపయోగించకుండా తనకు ఎలాంటి ఇబ్బందులు కలిగించొద్దని మరోసారి చేతులెత్తి నమస్కరిస్తున్నానని పేర్కొన్నారు. సాధారణంగా తనదైన శైలిలో ఘాటుగా స్పందించే బండ్ల గణేష్ ఈసారి చాలా సున్నితంగా, భావోద్వేగంతో విజ్ఞప్తి చేయడం ఆసక్తిని కలిగిస్తోంది. ఇటీవల బండ్ల గణేష్‌కు రాజకీయంగా ఏదైనా కీలక పదవి దక్కబోతోందంటూ సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. అయితే, ఈ ప్రచారంపై ఆయన ఇప్పటివరకు నేరుగా స్పందించలేదు. తాజా పోస్టులో మాత్రం తనకు ఎలాంటి పదవులు, హోదాలపై ఆసక్తి లేదని ప్రత్యేకంగా చెప్పడంతో.. ఈ వ్యాఖ్యలు రాజకీయ పదవుల ప్రచారాన్ని ఉద్దేశించే చేశారా? అనే చర్చ మొదలైంది. అయితే బండ్ల గణేష్ తన పోస్టులో ఎవరినీ, ఏ ప్రచారాన్ని నేరుగా ప్రస్తావించలేదు. బండ్ల గణేష్ గత కొంతకాలంగా సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటున్నారు. తనకు ఆత్మీయులైన వారికి పుట్టినరోజు శుభాకాంక్షలు చెప్పడంతో పాటు, తనను టార్గెట్ చేసే వారికి కూడా కొటేషన్ల రూపంలో కౌంటర్లు ఇస్తున్నారు. ‘నా మౌనాన్ని బలహీనత అనుకోవద్దు.. సమయం కోసం ఆగుతున్నాను’ అంటూ కామెంట్స్ సోషల్ మీడియాలో ఆసక్తి రేపారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# అక్రమ అరెస్టులతో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయొద్దు

### చండూరులో కాంగ్రెస్ నాయకుల రాస్తారోకో...



**అక్షరకలం, చండూరు**

ఢిల్లీలో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలతో పాటు 'ఇండియా' కూటమి అగ్రనేతల అరెస్టులను ఖండిస్తూ చండూరులో కాంగ్రెస్ నాయకులు గురువారం రస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఛైర్మన్ డా. కోడి శ్రీనివాసులు, మండల పార్టీ అధ్యక్షుడు మేకల సాగర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఐతరాజు మల్లేష్ మాట్లాడారు. కేంద్రంలోని మోదీ, అమిత్ షాల కనుసన్నల్లోనే ఎన్నికల సంఘం అక్రమాలకు పాల్పడుతోందని, అర్హులైన వారి ఓట్లను తొలగిస్తే సహించేది లేదని హెచ్చరించారు.కేంద్ర ఎన్నికల అధికారి విఘ్నేశ్ కుమార్‌ను వెంటనే విధుల నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఢిల్లీలో కాంగ్రెస్ నేతలపై పోలీసుల దాడి ప్రజాస్వామ్య వ్యవస్థపై జరిగిన దాడితో సమానమని మండిపడ్డారు. అక్రమ అరెస్టులతో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న కేంద్ర ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ భూతరాజు దశరథ, జిల్లా నాయకుడు కాసాల జనార్ధన్‌రెడ్డి, కౌన్సిలర్ కోడి సుష్మ, మండల, పట్టణ మహిళా విభాగ అధ్యక్షురాళ్లు పందిరి రాధా, కారింగు పల్లవి, నాయకులు ఫరీఫ్, మొగుదాల వెంకన్న, ఖలీలు,కన్నెబోయిన నాగరాజు, సంగెపు శ్రీను, పన్నాల లింగయ్య, కారింగు రామ్మూర్తి, నేర్లకంటి రవికుమార్,సుజావుదిన్, ఇరిగి వెంకటేశం, గండు వెంకట్ గౌడ్ , రమాదేవి, పంగ రామకృష్ణ, బొల్ల జనార్ధన్, సత్యం, సర్వేశ చారి తదితరులు పాల్గొన్నారు.

# మద్యానికి బానిసై యువకుడి ఆత్మహత్య

**అక్షరకలం వలిగొండ**



మద్యానికి బానిసైన ఓ యువకుడు కుటుంబ సభ్యులతో గొడవపడి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన వలిగొండ మండలంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... రాజాపేట మండలం వసంతపురం గ్రామానికి చెందిన జంగిటి కర్ణాకర్ (25) కుటుంబం ఏదుల్లగూడెంలో నివాసముంటోంది. కర్ణాకర్ ఇంటర్ వరకు చదివి ప్రస్తుతం కూలీ పనులు చేస్తున్నాడు. గత కొంతకాలంగా మద్యానికి బానిసైన ఇతడిని కుటుంబ సభ్యులు పలుమార్లు మందలించారు. ?రెండు రోజుల క్రితం మద్యం కోసం డబ్బులు అడగ్గా తండ్రి నిరాకరించడంతో, తన సెల్‌ఫోన్ అమ్మేసి మద్యం తాగాడు. అనంతరం కొత్త ఫోన్ కొనేందుకు డబ్బులు కావాలని ఇంట్లో అడగగా, లేవని చెప్పడంతో మనస్తాపానికి గురయ్యాడు. ఈ క్రమంలో గురువారం ఉదయం ఏదుల్లగూడెం శివారులోని ఓ వ్యవసాయ భూమిలోని వేపచెట్టుకు చున్నీతో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడి తండ్రి బిక్షపతి ఫిర్యాదు మేరకు వలిగొండ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఆర్థిక సహాయం అందజేసిన ముద్దసాని కిరణ్ రెడ్డి



**వలిగొండ అక్షరకలం**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం మొగిలిపాక గ్రామానికి చెందిన ఉండాడి ఎల్లమ్మ ఈ రోజు ఉదయం అనారోగ్యంతో మరణించారు అని తెలుసుకొని వారి కుటుంబానికి 10,000 ఆర్థిక సహాయం చేసిన శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థాన మాజీ చైర్మన్ ముద్దసాని కిరణ్ రెడ్డి. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు బీమనబోయిన బిక్షపతి బిక్షపతి,మాజీ సర్పంచ్ జక్కుల శంకరయ్య,పాల సంఘం చైర్మన్ అమీర్శెట్టి శ్రీనివాస్ మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు పబ్బు మల్లేష్ గౌడ్,ముద్దసాని శేఖర్ రెడ్డి,మొగిలిపాక దుర్గయ్య, గుండాల రమేష్,మొగిలిపాక పెంటయ్యా, మర్ల లక్ష్మయ్య,మచ్చ రాజు,మచ్చ సుధాకర్,మచ్చ రమేష్ పాల్గొన్నారు.

## ఓటు చోరీపై కాంగ్రెస్ పోరాటం

**అక్షరకలం యాదాద్రిభువనగిరి**

ఓటర్ల జాబితా సవరణలో పారదర్శకత లేకపోవడంపై ప్రశ్నించిన లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీలతో పాటు పలువురు ప్రతిపక్ష ఎంపీలను ఢిల్లీ పోలీసులు అదుపులోకి తీసుకోవడాన్ని నిరసిస్తూ ఏఐసీసీ పిలుపు మేరకు కాంగ్రెస్ పార్టీ 'బ్లాక్ డే' నిర్వహించింది. ?యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం ఎదుట నిర్వహించిన ఈ నిరసన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కును కాలరాయడం దారుణమని, 'ఓట్ చోరీ' ఆరోపణలపై కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎన్నికల వ్యవస్థపై ప్రజల్లో నెలకొన్న అనుమానాలను నివృత్తి చేసి, ప్రజాస్వామ్య విలువలను కాపాడాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# క్రమశిక్షణతో చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలి

**చిట్యాల : సెప్టెంబర్ 08 (అక్షర కలం )**



ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను శ్రద్ధగా విని, క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని చిట్యాల పురపాలక చైర్‌పర్సన్ పందిరి గీతా అన్నారు. చిట్యాల పట్టణంలోని ప్రాథమిక పాఠశాలలో గురువారం విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న ఉచిత యూనిఫామ్స్, షూస్, బెల్టులను ఆమె పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, షూస్, టైలు, బెల్టులు, యూనిఫామ్స్‌తో కూడిన కిట్లను అందిస్తోందని తెలిపారు. త్వరలోనే అన్ని పాఠశాలల్లో బ్రేక్‌ఫాస్ట్ కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని, లక్ష్యాలను నిర్దేశించుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. పాఠశాలలో అవసరమైన మౌలిక వసతుల కల్పనకు మున్సిపాలిటీ తరఫున సహకారం అందిస్తామని చెప్పారు. 173 మంది విద్యార్థులు చదువుతున్న ఈ పాఠశాలలో తరగతి గదుల కొరత ఉందని, ఈ సమస్యను ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే వేముల వీరేశం దృష్టికి తీసుకెళ్లి అదనపు తరగతి గదులు మంజూరు చేయించేందుకు కృషి చేస్తానని చైర్‌పర్సన్ గీతా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ గుండెబోయిన శ్రీలక్ష్మి, కౌన్సిలర్ కుక్కల లత రాజేష్, ఉపాధ్యాయులు వై. సరిత, ఎస్. సతీష్ కుమార్, ఏ. చైతన్య, జి. మహేశ్వరి, కె. మాధవి తదితరులు పాల్గొన్నారు.

# 30 లక్షలతో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే బాలు నాయక్ శ్రీకారం

**అక్షరకలం దేవరకొండ**



గ్రామీణ ప్రాంతాల అభివృద్ధితో పాటు మహిళా సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. చింతపల్లి మండలంలో గురువారం ఆయన విస్తృతంగా పర్యటించి గోడుకొండ్ల, వి.టి.నగర్‌లలో మహిళా సమాఖ్య భవనాలకు, గొల్లపల్లిలో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపనలు చేయడంతో పాటు ధైర్యపురి తండాలో రూ.10 లక్షలతో పూర్తయిన మహిళా సంఘ భవనాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మహిళలు కేవలం పొదుపుకే పరిమితం కాకుండా స్వయం ఉపాధి ద్వారా ఆర్థిక స్వావలంబన సాధించాలనే ఉద్దేశంతోనే ఈ భవనాలను అందుబాటులోకి తెస్తున్నామన్నారు. గ్రామాల అవసరాలకు అనుగుణంగా నిధులను సద్వినియోగం చేస్తూ మౌలిక వసతులను దశలవారీగా మెరుగుపరుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక కాంగ్రెస్ నాయకులు, అధికారులు, మహిళా సంఘాల ప్రతినిధులు మరియు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గూడూరులో ఘనంగా 'పోషణ మాసం' కార్యక్రమం

**అక్షరకలం బిబినగర్**



?బీబీనగర్ మండల పరిధిలోని గూడూరు గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాల్లో 'పోషణ మాసం' కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ?ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బింగి అలివేలు మంగ శ్రీనివాస్ మాట్లాడుతూ.. గర్భిణులు, బాలింతలు, కౌమార బాలికలు, చిన్న పిల్లలు పౌష్టికాహారాన్ని తీసుకోవడం ద్వారా పోషకాహార లోపాన్ని నివారించవచ్చని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం టీసీపీఎస్ సూపర్వైజర్ మాట్లాడుతూ సరియైన పోషకాహారంతోనే ఆరోగ్యకరమైన సమాజం సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జాన సత్యనారాయణ, వార్డు సభ్యులు దొనకొండ శ్రీరాములు, 'పల్లె వెలుగు' డాక్టర్ మనీషా, అంగన్వాడీ టీచర్లు లోకదాసు రాధిక, ముష్కే శ్యామల, రాజేశ్వరి, మహిళా సంఘ ప్రతినిధులు, ఆయాలు, బాలింతలు, గర్భిణులు తదితరులు పాల్గొన్నారు.

# 2027 ఏప్రిల్ కల్లా పనులు పూర్తి కావాలి

## -- ఇంజనీరింగ్ అధికారులకు కలెక్టర్ చంద్రశేఖర్ స్పష్టీకరణ

**ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం**



నల్గొండ నియోజకవర్గానికి సంబంధించి నల్గొండ పట్టణం సమీపంలోని ఎస్ ఎల్ బి సి వద్ద చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఒప్పందం ప్రకారం 2027 ఏప్రిల్ లో పనులను పూర్తి చేసి అప్పగించాల్సి ఉందని, అందువల్ల అన్ని రకాల పనులను వేగవంతం చేయాలని, ప్రస్తుతం చేస్తున్న పనికి అదనంగా క్యూబిక్ మీటర్ల పనిని పెంచాల్సిన అవసరం ఉందని కలెక్టర్ అన్నారు. పనుల నాణ్యత, నిర్మాణ పనులను కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ డబ్ల్యు ఐ డి సి డిప్యూటీ ఇంజనీర్ శివకుమార్, ఏఈఈ కిరణ్ కుమార్, ప్రాజెక్ట్ మేనేజర్ మురళీధర్ రెడ్డి లతో మాట్లాడుతూ నిర్దేశించిన సమయంలో గా పనులు పూర్తి చేయడం పై దృష్టి కేంద్రీకరించాలని, పనుల్లో జాప్యం లేకుండా చూడాలని ఆదేశించారు. సైట్ ఇంజనీర్లు అఖిల్ రెడ్డి, శేఖర్, తదితరులు ఉన్నారు.

# మినిమల్లీ ఇన్వాసివ్ సర్జరీతో ఛాతీ జబ్బులకు శాశ్వత పరిష్కారం -- డాక్టర్ రోహన్ రెడ్డి

**అక్షరకలం నల్గొండ**



ఛాతీ, ఊపిరితిత్తులు, అన్నవాహిక సంబంధిత సంక్లిష్ట వ్యాధులకు 'మినిమల్లీ ఇన్వాసివ్ థొరాసిక్ సర్జరీ' ఒక వరమని, అత్యాధునిక రోబోటిక్ సాంకేతికతతో వీటికి సురక్షితమైన చికిత్స అందుబాటులోకి వచ్చిందని సోమాజిగూడ యశోద హాస్పిటల్స్ ప్రముఖ థొరాసిక్ సర్జన్ డాక్టర్ రోహన్ రెడ్డి తెలిపారు. నల్గొండలోని ఒక ప్రైవేట్ హోటల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో ఛాతీకి సంబంధించిన శస్త్రచికిత్సలు చేయాలంటే ఛాతీ భాగాన్ని పూర్తిగా తెరిచి (ఓపెన్ సర్జరీ) చేయాల్సి వచ్చేదని, దీనివల్ల రోగు తీవ్రమైన నొప్పి, అధిక రక్తస్రావం ఎదుర్కొనేవారని ఆయన గుర్తుచేశారు. కానీ ప్రస్తుతం యశోద హాస్పిటల్స్‌లో అందుబాటులో ఉన్న వీడియో అసిస్టెడ్ థొరాసిక్ సర్జరీ రోబోటిక్ అసిస్టెడ్ థొరాసిక్ సర్జరీ (రాట్స్ ) పద్ధతుల ద్వారా కేవలం చిన్న రంధ్రం లేదా కోతతోనే సంక్లిష్టమైన ఆపరేషన్లను పూర్తి చేస్తున్నట్లు వెల్లడించారు. హై-డెఫినిషన్ ఇమేజింగ్, రోబోటిక్ టెక్నాలజీ వల్ల పక్కనే ఉండే సున్నితమైన అవయవాలకు ఎలాంటి హాని జరగకుండా కణితి లేదా వ్యాధి బారిన పడిన భాగాన్ని తొలగించవచ్చు. పెద్ద కోతలు లేకపోవడం వల్ల సర్జరీ తర్వాతి నొప్పి చాలా తక్కువగా ఉంటుంది. ఇన్ఫెక్షన్ల భయం ఉండదు. రోగులు వారం గడవకముందే కోలుకుని, త్వరగా తమ దైనందిన పనుల్లో నిమగ్నమవ్వవచ్చని వివరించారు. లక్షణాలు కనిపించిన వెంటనే వ్యాధిని ముందస్తుగా గుర్తించడం వల్ల క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల నుంచి సులభంగా బయటపడొచ్చని డాక్టర్ రోహన్ రెడ్డి స్పష్టం చేశారు. యశోద హాస్పిటల్స్‌లో పల్మోనాలజిస్టులు, ఆంకాలజిస్టులు, రేడియాలజిస్టులు, క్రిటికల్ కేర్ నిపుణులతో కూడిన మల్టీడిసిప్లినరీ బృందం నిరంతరం అందుబాటులో ఉంటూ రోగులకు నాణ్యమైన వైద్యం అందిస్తోందని చెప్పారు. ?ఈ కార్యక్రమంలో యశోద హాస్పిటల్స్ సీనియర్ మేనేజర్ ఉమేష్, అసిస్టెంట్ మేనేజర్ వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# సద్దుల బతుకమ్మ ఉత్సవాల నిర్వహణకు పటాన్చెరు నియోజకవర్గంలో విస్తృత ఏర్పాట్లు

**అక్షర కలం, అందోలు:**



తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగలో అత్యంత ముఖ్యమైన సద్దుల బతుకమ్మ ఉత్సవాల నిర్వహణకు సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గంలో విస్తృత ఏర్పాట్లు చేపట్టడం జరుగుతుంది. సద్దుల బతుకమ్మకు పటిష్ట ఏర్పాట్ల కోసం సైబరాబాద్ మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ జ్యోతి రెడ్డి, ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, మాజీ కార్పొరేట్ మెట్టు కుమార్ యాదవ్, జిహెచ్ఎంసి అధికారులతో కలిసి పటాన్చెరులోని బతుకమ్మ ఘాట్లను పరిశీలించారు. ఉత్సవాలకు వేలాది మంది ఆడపడుచులు, కుటుంబ సభ్యులు హాజరుకానున్న నేపథ్యంలో వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు ప్రణాళికతో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు
ఈ నేపథ్యంలో పటాన్చెరు జాతీయ రహదారి పక్కన ఉన్న సాకి చెరువు బతుకమ్మ ఘాట్ ను సైబరాబాద్ మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ జ్యోతి రెడ్డి, జిహెచ్ఎంసి అధికారులు డీఈ కృష్ణవేణి, ఏఈ లావణ్య, ఫైజన్‌లతో కలిసి ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ కలియతిరిగారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ సద్దుల బతుకమ్మ ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా రాత్రివేళల్లో మహిళలు, చిన్నారులు, వృద్ధులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా బతుకమ్మ ఘాట్‌ల వద్ద తగినంత విద్యుత్ దీపాల ఏర్పాటు చేయాలని సూచించారు.
అలాగే ఘాట్‌ల పరిసరాల్లో పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి సదుపాయం, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్, బ్యారికేడింగ్, పోలీసు బందోబస్తు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. బతుకమ్మల నిమజ్జనం సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా అవసరమైన భద్రతా చర్యలు చేపట్టడంతో పాటు గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలని అధికారులను ఆయన ఆదేశించారు. బతుకమ్మ నిమజ్జనం సమయంలో ప్రజలు చెరువులోని లోతైన ప్రాంతాలకు వెళ్లకుండా పటిష్టమైన బ్యారికేడ్లు ఏర్పాటు చేయాలని, ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని జిహెచ్ఎంసీ అధికారులను కోరారు.

అక్షర కలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# నల్గొండలో 'టీబీ ముక్త్' ఉద్యమం

**-- ఏఐ టెక్నాలజీతో ముందస్తు గుర్తింపు, నివారణే లక్ష్యం**
**--జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్**
**--126 గ్రామాల సర్పంచులకు పురస్కారాలు అందించిన కలెక్టర్, ఎమ్మెల్సీ**
**- బాధితులకు నెలకు రూ.1000 పోషణ భత్యం**

ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం

వచ్చే ఏడాది చివరి నాటికి నల్గొండ జిల్లాను క్షయవ్యాధి (టీబీ) రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు సమష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. ఈ ఏడాది జిల్లాలో మరో 50 శాతం గ్రామాలను టీబీ రహిత గ్రామాలుగా ప్రకటించేలా అధికారులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, ఎన్‌సీసీ, మై భారత్ స్వచ్ఛంద సేవకులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. గురువారం కలెక్టరేట్ ఆవరణలో ఉన్న ఉదయాదిత్య భవన్ లో జిల్లా క్షయ నివారణ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ శంకర్ నాయక్‌తో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. టీబీ బ్యాక్టీరియా ద్వారా వ్యాపించే వ్యాధి అని, ప్రస్తుతం వ్యాధి నిర్ధారణ, చికిత్సకు అవసరమైన వైద్య సదుపాయాలు అందుబాటులో ఉన్నందున ముందస్తుగా గుర్తిస్తే టి బి పూర్తిగా నయం చేయవచ్చని కలెక్టర్ తెలిపారు. టీబీ లక్షణాలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించడంతోపాటు, అనుమానితులకు సకాలంలో పరీక్షలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.జిల్లాలోని 23 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో టీబీ నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం జరుగుతున్నదని, నకిరేకల్, మిర్యాలగూడ, దేవరకొండ, నాగార్జునసాగర్, మర్రిగూడ, నార్కెట్‌పల్లి తదితర ప్రాంతాల్లో టీబి చికిత్సా సేవలు అందుబాటులో ఉన్నాయని, ఈ సేవలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. టీబీ సోకిన వారు వ్యాధి తగ్గిందనే భావనతో మందులను మధ్యలోనే నిలిపివేయకుండా, వైద్యుల సూచన మేరకు కనీసం 6 నెలలపాటు క్రమం తప్పకుండా మందులు వాడాలని కలెక్టర్ సూచించారు.టీబీ నిర్మూలనలో భాగంగా టీబిని ముందుగానే గుర్తించేలా కృత్రిమ మేధ (ఏఐ) ఆధారిత సాంకేతికతను విస్తృతంగా వినియోగించేందుకు చర్యలు చేపడుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. స్మార్ట్‌ఫోన్లలో టీబీ సంబంధిత యాప్ ను ఉపయోగించడం ద్వారా వ్యాధి లక్షణాలపై ప్రాథమిక అవగాహన కల్పించవచ్చని,స్థానిక భాషలో అడిగే ప్రశ్నలకు సమాధానాలు అందించే సదుపాయం కూడా ఇందులో ఉంటుందని, టీబీపై ఇంటింటికి అవగాహన కల్పిస్తూనే, ఇరుగుపొరుగు వారికి కూడా అవగాహన కల్పించాలని సూచించారు.కృత్రిమ మేధ ఆధారిత మొబైల్ పరీక్షా పరికరాలు కూడా అందుబాటులోకి వచ్చాయని, వాటి వినియోగంపై సిబ్బందికి శిక్షణ ఇవ్వాలని వైద్యాధికారులను ఆదేశించారు. నర్సింగ్ కళాశాలల సిబ్బంది, విద్యార్థులకు ఏఐ ఆధారిత పరీక్షా పరికరాల వినియోగంపై శిక్షణ ఇచ్చి, గ్రామాల్లో నిర్వహించే టీబీ అవగాహన, పరీక్షా కార్యక్రమాల్లో వారి సేవలను వినియోగించుకోవాలని కలెక్టర్ అన్నారు. దీనివల్ల విద్యార్థులకు ప్రాయోగిక శిక్షణ లభించడంతోపాటు, గ్రామస్థాయిలో టీబీ కేసులను ముందుగానే గుర్తించే అవకాశం ఉంటుందని తెలిపారు. గ్రామాల్లో ఇప్పటికే నిర్వహిస్తున్న ఆరోగ్య సర్వేలను టీబీ నిర్మూలన కార్యక్రమంతో అనుసంధానం చేయాలని అధికారులను ఆదేశించారు. క్షయ నిర్మూలనలో ఎన్‌సీసీ, మై భారత్ స్వచ్ఛంద సేవకులు, సామాజిక స్వచ్ఛంద సంస్థలను భాగస్వామ్యం చేసి గ్రామస్థాయిలో అవగాహన, పరీక్ష కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని ఆదేశించారు. సర్పంచ్‌లు, మున్సిపల్ కౌన్సిలర్లు, కార్పొరేటర్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు టీబీ నిర్మూలన కార్యక్రమాన్ని ఉద్యమంలా చేపట్టాలని కలెక్టర్ అన్నారు.గ్రామ సర్పంచులు గ్రామసభలో టిబి ని ఒక ఎజెండాగా పెట్టుకోవాలని కోరారు. టీబి నియంత్రణలో భాగంగా జిల్లాలోఇప్పటికే 126 గ్రామాలను టీబీ రహిత గ్రామాలుగా ప్రకటించినప్పటికి ఆప్రాంతాల్లోనూ వ్యాధి పునరావృతం కాకుండా నిరంతరం అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఈ ఏడాది మరో 50 శాతం గ్రామాలను టీబీ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దితే జిల్లాలో సగం గ్రామాలను టీబీ రహిత గ్రామాలుగా ప్రకటించే అవకాశం ఉంటుందని, వచ్చే ఏడాది చివరి నాటికి జిల్లాను పూర్తిగా టీబీ రహిత జిల్లాగా ప్రకటించే లక్ష్యంతో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. టీబి నియంత్రణకు రిచ్ ఫౌండేషన్ సామాజిక బాధ్యతగా సుమారు రూ.11 లక్షల విలువైన టీబి నిర్ధారణ పరీక్ష పరికరాలను సి ఎస్ ఆర్ కింద అందించినట్లు వెల్లడించారు .టీ బి వ్యాధిగ్రస్తుల సంక్షేమంలో భాగంగా టీబి సోకిన వారికి నెలకు పోషణ కోసం 1000 రూపాయలు ఇవ్వడం జరుగుతున్నదని, టిబి వ్యాధిగ్రస్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగంచేసు కోవాలని కోరారు. టీబీ నిర్మూలనకు జిల్లా యంత్రాంగం తరఫున అవసరమైన పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని కలెక్టర్ తెలిపారు. ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ ఒకప్పుడు టీ బి అంటే ప్రాణాంతకమైన వ్యాధి అని భయపడేవారని, ఇప్పుడు ఆధునిక టెక్నాలజీ, మెడిసిన్స్ అందుబాటులోకి వచ్చినందున భయపడాల్సిన అవసరం లేదని, టీబి నివారణకు డాక్టర్లతోపాటు, ప్రజా ప్రతినిధులు , స్వచ్ఛంద సంస్థలు,టిబి ముక్త్ కోసం కృషి చేసి నల్లగొండ జిల్లాలో టీబి వ్యాధిగ్రస్తులు లేకుండా చూడాలని కోరారు. అనంతరం జిల్లా కలెక్టర్, ఎమ్మెల్సీలు 126 టిబి రహిత గ్రామాల సర్పంచులకు సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి, శిక్షణ సహాయ కలెక్టర్ శ్రీకాంత్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి రాహుల్, టీబీ అధికారి రవిప్రసాద్, డిపిఓ తరుణ్ చక్రవర్తి, సర్పంచులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ఎంపీడీవోలు, ఎన్.సి సి విద్యార్థులు, నర్సింగ్ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.





## యువత స్వయం ఉపాధితో ఆర్థికంగా రాణించాలి : మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్



తుంగతుర్తి అక్టోబర్ 8 (అక్షర కలం)

నిరుద్యోగ యువత స్వయం ఉపాధితో ఆర్థికంగా రాణించాలని తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ అన్నారు. గురువారం తుంగతుర్తి మండల కేంద్రంలోని బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు తడకమళ్ళ రవికుమార్ ఇటీవల ఏర్పాటు చేసిన రాయల్ చైనీస్ ఫాస్ట్ ఫుడ్ సెంటర్ ను, గుండ గాని క్రాంతి కుమార్ ఏర్పాటుచేసిన పెయింట్ షాపును ఆయన సందర్శించి మాట్లాడారు. యువత ప్రభుత్వ ఉద్యోగాల కోసం పోటీ పడుతూనే ప్రత్యామ్నాయంగా వివిధ వ్యాపారాల్లో రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్, కేతిరెడ్డి గోపాల్ రెడ్డి, తునికి సాయిల్ గౌడ్ గుండగాని దుర్గయ్య, కొండగడుపుల నాగయ్య, కరుణాకర్, గొపగాని రమేష్ గునిగంటి సంతోష్, ఉప్పుల నాగమల్లు, బొజ్జ సాయి కిరణ్ మల్లికార్జున్, మల్లేష్, మధు, సాయి, గోపి, రాజు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఓట్ల తొలగింపుపై ప్రశ్నిస్తే అరెస్టు చేయడం సరికాదు



తుంగతుర్తిఅక్టోబర్ 08( అక్షర కలం)

తుంగతుర్తి మండల కేంద్రంలోని స్థానిక చౌరస్తాలో గురువారం రోజున కాంగ్రెస్ మండల నాయకులు ధర్నా కార్యక్రమం చేపట్టారు,ఈ సందర్భంగా మాట్లాడుతూ... ప్రజాస్వామ్యంలో ప్రజల ప్రాథమిక హక్కైన ఓటు పరిరక్షణ కోసం ప్రశ్నిస్తూ ఢిల్లీలో శాంతియుతంగా ఆందోళన చేపట్టిన కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ ప్రియాంక గాంధీ లను అరెస్టులు చేయడం సరికాదని ఆగ్రహం వ్యక్తం చేశారు, కాంగ్రెస్ పార్టీ అగ్ర నేతల అరెస్టును ఖండిస్తూ ఎఐసిసి పిలుపు మేరకు, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ ఆదేశాల మేరకు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం నిర్వహించారు,ఓటర్ల జాబితా సవరణ పేరిట గ్రామీణ ప్రాంతాల్లోని లక్షలాది అర్హులైన ఓట్లను అక్రమంగా తొలగించడం ప్రజాస్వామ్య హక్కులపై దాడి చేసినట్లేనన్నారు.కేంద్ర ఎన్నికల సంఘం స్వతంత్రంగా వ్యవహరించకుండా, అధికార పక్ష కనుసన్నల్లో పనిచేస్తోందని విమర్శించారు,ఓట్ల చోరీకి బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకొని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయం చైర్మన్ గంగరాజు, సర్పంచుల ఫోరం అధ్యక్షులు బికోజి, ఎస్సీ సెల్ అధ్యక్షులు శంకర్, కాంగ్రెస్ జిల్లా నాయకులు రామచంద్రు, దాసరి శీను ,కొండరాజు, కొండ పరశురాం, గ్రంథాలయం డైరెక్టర్ వెంకటేష్ నేత, గ్రంథాలయం డైరెక్టర్ సైజాన్, సీనియర్ నాయకులు తూమ్ శ్రీశైలం, మాజీ ఉపసర్పంచి తూము లింగయ్య, సీనియర్ నాయకులు భాషాబైనా వెంకన్న, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి స్కూల్ లో పౌష్టిక అల్పాహార కార్యక్రమం ప్రారంభం

మందమర్రి, అక్టోబర్ 08 అక్షర కలం:

విద్యార్థుల శారీరక ఆరోగ్యం, మానసిక వికాసమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పౌష్టిక అల్పాహార కార్యక్రమాన్ని గురువారం పట్టణంలోని సింగరేణి ఉన్నత పాఠశాలలో ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి సింగరేణి ఏరియా జీఎం ఎన్ రాధాకృష్ణ ముఖ్య అతిథిగా హాజరై, విద్యార్థులకు స్వయంగా అల్పాహారం వడ్డించి, కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జీఎం రాధాకృష్ణ మాట్లాడుతూ, రేపటి పౌరులైన పాఠశాల విద్యార్థుల ఆరోగ్యం, చదువును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టడం అభినందనీయమని తెలిపారు. ఉదయాన్నే పోషకాహారం లభించడం వల్ల పిల్లల్లో ఏకాగ్రత పెరుగుతుందన్నారు. మన ప్రాంతంలో ఏర్పాటు చేసిన సెంట్రల్ మోడర్న్ కిచెన్ ప్రారంభోత్సవం రోజునే అక్కడ నుంచి మన సింగరేణి పాఠశాల పిల్లలకు సైతం అల్పాహారం అందించాలని కోరామని, నేటి నుంచి మన సింగరేణి పిల్లలకు నాణ్యమైన, రుచికరమైన బ్రేక్ ఫాస్ట్ అందడం సంతోషంగా ఉందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు ఈ మోడర్న్ కిచెన్ సెంటర్ల నిర్మాణానికి సింగరేణి యాజమాన్యం సీఎస్ఆర్ కింద 50 కోట్ల రూపాయల నిధులను 7-8 మోడర్న్ కిచెన్ సెంటర్లకు అందించిందని, అందులో జిల్లా మోడర్న్ కిచెన్ సెంటర్ కు 7.5 కోట్ల రూపాయలు ఇచ్చామని తెలిపారు. అంతర్జాతీయ స్థాయి సాంకేతికతతో, అత్యంత పరిశుభ్రమైన వాతావరణంలో హరే కృష్ణ చారిటబుల్ ట్రస్ట్ నిపుణులైన వంటగాళ్ల ద్వారా ఈ ఆహారాన్ని సిద్ధం చేస్తున్నారన్నారు. సింగరేణి సంస్థ కేవలం బొగ్గు ఉత్పత్తికే పరిమితం కాకుండా సీఎస్ఆర్ నిధుల ద్వారా చుట్టుపక్కల ప్రాంతాల్లో అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతోందని, విద్యార్థుల భవిష్యత్తు కోసం ఈ నిధులు కేటాయించడం తృప్తినిస్తోందని, విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకుని ఆరోగ్యంగా ఉంటూ చదువుల్లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. అనంతరం పాఠశాల పరిసరాలను జీఎం పరిశీలించారు. పాఠశాల సిబ్బంది పెంచుతున్న కూరగాయల, పండ్ల మొక్కలను పరిశీలించి, కోతులు తినకుండా మెష్ వేయాలని ఫారెస్ట్ అధికారి నవీన్, సివిల్ అధికారి మదీనా భాషా లకు సూచించారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ డీజీఎం సీహెచ్ అశోక్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జె పురుషోత్తం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## అమరుల స్ఫూర్తి తో ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తాం...

**టీఆర్ఎస్ రాష్ట్ర నేత సయ్యద్ ఇస్మాయిల్**

నూతనకల్ : అక్టోబర్ 8 (అక్షర కలం)



తెలంగాణ రాష్ట్రం కలను స్వప్నించి ప్రాణ త్యాగాలు చేసిన అమరుల త్యాగాలు విలువైనవి అని వారి స్ఫూర్తి తో ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తాం అని తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర నాయకులు సయ్యద్ ఇస్మాయిల్, తుంగతుర్తి నియోజవర్గం ఇంచార్జి సూరారపు కృష్ణవేణి అన్నారు,గురువారం మండల కేంద్రం లో టీఆర్ఎస్ జెండా పండుగ నిర్వహించారు ఈ సందర్భంగా అంబేద్కర్ చౌరస్తా లో పార్టీ జెండాను ఆవిష్కరించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కల్వకుంట్ల కవిత మ్మ ఆదేశాను సారం తుంగతుర్తి నియోజవర్గం లో పాంచజన్యం సంకల్ప సభలు, సామాజిక న్యాయ సమావేశాలు ఊరూర నిర్వహిస్తామని చెప్పారు ఈ కార్యక్రమం లో టీఆర్ఎస్ నియోజకవర్గం నేతలు పిట్టల మహేష్,నకిరేకంటి చిరంజీవి, ధారావత్ ప్రవీణ్ నాయక్ రేణుక, వంశీ, సంపత్ జిల్లా, నియోజక మండలనాయకులు పాల్గొన్నారు,

# క్షయ వ్యాధి నిర్మూలనకు సమష్టిగా కృషి చేయాలి

**2030 నాటికి టీబీ రహిత భారత్ సాధనే లక్ష్యం**

**జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి చంద్రయ్య**

అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 08:

క్షయ వ్యాధి నిర్మూలనకు అందరం సమిష్టిగా కృషి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి చంద్రయ్య తెలిపారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి నరేందర్ రాథోడ్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి-జిల్లా పంచాయతీ అధికారి కిషన్, ఎన్‌సిసి కమాండెంట్లు లతో కలిసి టిబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ పి చంద్రయ్య మాట్లాడుతూ 2030 నాటికి దేశంలో టిబి (క్షయవ్యాధి)ని పూర్తిగా నిర్మూలించాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన టిబి ముక్త్ భారత్ అభియాన్ లో భాగంగా జోష్ టీమ్‌లను ఏర్పాటు చేసి, క్షేత్రస్థాయిలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. క్షయ వ్యాధి నిర్మూలనలో భాగంగా వార్డు, మండల స్థాయిలో జాయింట్ స్క్వాడ్ ఫర్ హెల్త్ బృందాలను ఏర్పాటు చేసి, ప్రజలకు వ్యాధిపై అవగాహన కల్పించడంతో పాటు అనుమానితులకు వైద్య పరీక్షలు నిర్వహించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, మంచిర్యాల జిల్లాలో ఇప్పటికే 15 టిబి ముక్త్ గ్రామ పంచాయతీలను గుర్తించడం జరిగిందని తెలిపారు. టిబి వ్యాధి బ్యాక్టీరియా ద్వారా వ్యాప్తి చెందే అంటువ్యాధి అని, దగ్గు, తుమ్ముల ద్వారా ఇతరులకు సోకే అవకాశం ఉంటుందని తెలిపారు. సాయంత్రం వేళల్లో జ్వరం రావడం, ఆకలి తగ్గడం, బరువు తగ్గడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. ముఖ్యంగా షుగర్, బిపి ఉన్నవారు, పొగతాగే అలవాటు ఉన్నవారు, రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్నవారు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, గ్రామాలలో నిర్వహించే వైద్య శిబిరాల వివరాలను ప్రజలకు ముందుగానే తెలియజేసి, అనుమానితులు పరీక్షలు చేయించుకునేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ప్రస్తుతం 265 యాక్టివ్ టిబి కేసులు ఉన్నాయని, టిబి రోగులకు ప్రతి నెలా వైద్య సిబ్బంది వారి ఇళ్లకు వెళ్లి మందులు అందించడంతో పాటు అవసరమైన వైద్య సేవలను అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం ద్వారా క్షయ వ్యాధి రోగులకు పోషకాహారం కోసం నిక్షయ్ పోషణ యోజన క్రింద నెలకు 1 వేయి రూపాయలు పోషణ భత్యం పూర్తి చికిత్స కాలం అందించడం జరుగుతుందని తెలిపారు. నిక్షయ్ మిత్ర కార్యక్రమం ద్వారా క్షయ రోగులను దత్తత తీసుకుని వారికి అవసరమైన పోషకాహారాన్ని అందించాలని, క్రమం తప్పకుండా మందులు తీసుకోవడం ద్వారా వ్యాధిని పూర్తిగా నయం చేసుకోవచ్చని తెలిపారు. సాధారణంగా వైద్యుల సూచన మేరకు నిర్దేశిత కాలం పాటు మందులను క్రమం తప్పకుండా వినియోగించాలని సూచించారు. టిబి రోగులను దూరం పెట్టకుండా వారికి మానసిక ధైర్యం కల్పించాలని, వ్యాధి నియంత్రణకు పాటించవలసిన జాగ్రత్తలు, నియమాలపై అవగాహన కల్పించాలని సూచించారు. మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, ఇతర సిబ్బంది ఒక్కొక్కరు ఒక టిబి రోగిని దత్తత తీసుకుని వారి ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని తెలిపారు. దేశ వ్యాప్తంగా టిబి ముక్త్ భారత్ అభియాన్ ద్వారా జోష్ టీమ్‌లను ఏర్పాటు చేసి వ్యాధి నిర్మూలనకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. గ్రామస్థాయిలో సర్పంచులు, పంచాయతీ అధికారులు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, ఎఎన్ఎంలు సమన్వయంతో పని చేసి టిబి నిర్మూలనకు కృషి చేయాలని, రోగులను దూరంగా ఉంచకుండా వారికి అవసరమైన సహకారం, మానసిక ధైర్యం అందించాలని సూచించారు. టి.బి. నిర్మూలనపై విస్తృత ప్రచారం నిర్వహించేందుకు మీడియా సహకారం తీసుకోవాలని తెలిపారు. టిబి నివారణ సంబంధించిన సమాచారం టోల్ ఫ్రీ నెంబర్ 1800-11-6666 ద్వారా అందించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం టిబి ముక్త్ భారత్ అభియాన్‌ను విజయవంతం చేసి, టిబి నిర్మూలనకు తమ వంతు కృషి చేస్తామని అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు. టిబి నిర్మూలనకు సంబంధించిన గోడప్రతులను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు, ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, ఎన్‌సిసి, మై భారత్ క్యాడెట్లు, వైద్య సిబ్బంది, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ఆలయ పునర్నిర్మాణం, పుష్కర ఘాట్ల పనులు నిర్ణీత గడువులో పూర్తి చేయాలి

### భక్తుల భద్రత, మౌలిక వసతులకు అత్యంత ప్రాధాన్యం

### : జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్



**జగిత్యాల/ధర్మపురి అక్టోబర్ 08 (అక్షర కలం)**

ధర్మపురి పట్టణంలోని ఉగ్ర నరసింహస్వామి ఆలయ పునర్నిర్మాణ పనులు, రానున్న గోదావరి పుష్కరాలను పురస్కరించుకుని నిర్మిస్తున్న పుష్కర ఘాట్ల పనులను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గోదావరి పుష్కరాలను పురస్కరించుకుని కొనసాగుతున్న పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటిస్తూ, నిర్ణీత గడువులోగా నిర్మాణాన్ని పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం గోదావరి నది పరివాహక ప్రాంతంలో నిర్మిస్తున్న పుష్కర ఘాట్ల పనులను పరిశీలించారు. 2027 గోదావరి పుష్కరాలకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లను ముందస్తుగా పూర్తి చేయాలని సూచించారు. పుష్కర ఘాట్ల నిర్మాణ పనులను వేగవంతం చేయడంతో పాటు నాణ్యతతో పూర్తి చేయాలని ఆదేశించారు. భక్తుల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తూ పారిశుద్ధ్యం, తాగునీరు, విద్యుత్, రహదారులు, రాకపోకలు, ఇతర మౌలిక వసతులను సమగ్రంగా ఏర్పాటు చేయాలని సూచించారు. పుష్కరాల సమయంలో భక్తుల రద్దీకి అనుగుణంగా ఘాట్ల వద్ద అవసరమైన సౌకర్యాలు, భద్రతా చర్యలను ముందుగానే ప్రణాళిక రూపొందించి అమలు చేయాలని తెలిపారు. అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని, నిర్దేశించిన గడువులోగా పుష్కరాల ఏర్పాట్లన్నింటినీ పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీఓ పి. మధుసూదన్, మున్సిపల్ చైర్మన్ నాగలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, ఎంపీడీవో, తహసీల్దార్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# భారత ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్ "బ్లాక్ డే"

### "ఓటు చోరీ"పై ప్రశ్నిస్తే దౌర్జన్యమా? : డీసీసీ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్

**మహబూబ్‌నగర్. అక్టోబర్ 8 అక్షర కలం :**

"ఓటు చోరీ"కి వ్యతిరేకంగా పోరాడుతున్న లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రా, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, ఇండియా కూటమి ఎంపీలపై దౌర్జన్యంగా వ్యవహరించడం, లాఠీచార్జ్ చేయడాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం మహబూబ్‌నగర్ తెలంగాణ చౌరస్తాలో "బ్లాక్ డే" నిర్వహించారు. టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేశ్‌కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ నిరసనకు డీసీసీ అధ్యక్షుడు అంగంపల్లి సంజీవ్ ముదిరాజ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సంజీవ్ ముదిరాజ్ మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత పవిత్రమైనదని, దానిని కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అన్నారు. ప్రజల ఓటు హక్కుకు భంగం కలిగించే ఎలాంటి చర్యలను కాంగ్రెస్ పార్టీ సహించదని స్పష్టం చేశారు. "ఓటు చోరీ"పై ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష నేతల గొంతు నొక్కేందుకు లాఠీచార్జ్ చేయడం, దౌర్జన్యానికి పాల్పడటం ప్రజాస్వామ్య స్ఫూర్తికి పూర్తిగా విరుద్ధమని సంజీవ్ ముదిరాజ్ మండిపడ్డారు. రాహుల్ గాంధీ చేస్తున్న



పోరాటానికి దేశవ్యాప్తంగా ప్రజల మద్దతు ఉందని తెలిపారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం, ఎన్నికల వ్యవస్థపై ప్రజల్లో అనుమానాలు, ఆందోళనలు వ్యక్తమవుతున్న సమయంలో వాటికి సమాధానం చెప్పాల్సింది పోయి ప్రతిపక్ష నాయకులపై దాడులకు పాల్పడటం సరికాదన్నారు. ప్రజాస్వామ్య సంస్థలను బలోపేతం చేయడం, రాజ్యాంగ విలువలను కాపాడటం, ప్రతి ఓటుకు రక్షణ కల్పించడం కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని పేర్కొన్నారు. "ఓటు మన హక్కు.. ప్రజాస్వామ్యం మన బాధ్యత" అనే నినాదంతో ప్రజల్లో చైతన్యం తీసుకొస్తామని సంజీవ్ ముదిరాజ్ అన్నారు. ఈ కార్యక్రమంలో బూత్పూర్ మున్సిపల్ చైర్మన్ బాలకోటి, డీసీసీ కమిటీ సభ్యులు సత్తూర్ చంద్రకుమార్ గౌడ్, మినాజుద్దీన్, రాములు యాదవ్, ఎం.ఏ. కలీమ్, టీపీసీసీ అధికార ప్రతినిధి జాహిర్ అక్తర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు వినోద్‌కుమార్, ఎన్.పీ. వెంకటేష్, టౌన్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మత్ అలీ, మీడియా సెల్ సి.జె. బెనహర్, జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ పసుల రాజు, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఆవేజ్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, జిల్లా మత్స్య పారిశ్రామిక సంఘం అధ్యక్షుడు గోనెల శ్రీనివాస్, కార్పొరేటర్లు ఎం.పీ. ప్రవీణ్‌కుమార్, మెగ్యా నాయక్, గులాం జాహిర్, పాల్గొన్నారు.

### రేవల్లి బుక్షపతి మృతికి కౌన్సిలర్ టీఎన్ఆర్ జగదీష్ సంతాపం పూలమాల వేసి నివాళులు కుటుంబానికి డబ్బులు ఆర్థిక సహాయం

జోగులాంబ గద్వాల్ జిల్లా అక్షర కలం ప్రతినిధి

గద్వాల పట్టణంలో పిల్లిగుండ్ల కాలనీకి చెందిన రేవల్లి బుక్షపతి మృతి చెందడంతో కుటుంబ సభ్యులను పరామర్శించిన కౌన్సిలర్ టీఎన్ఆర్ జగదీష్ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. బుక్షపతి మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ టీఎన్ఆర్ జగదీష్ మాట్లాడుతూ.. బుక్షపతి మృతి కుటుంబ సభ్యులకు, బంధువులకు, కుల పెద్దలకు తీరని లోటని



పేర్కొన్నారు. మృతుడి కుటుంబానికి తన వంతుగా అండగా నిలుస్తామని తెలిపారు. అనంతరం డబ్బులు ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. కుల పెద్దలు, కుటుంబ సభ్యులు, బంధువులు మరియు స్థానికులు సమక్షంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బుక్షపతి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, ఎలాంటి అవసరం వచ్చినా తమ దృష్టికి తీసుకురావాలని కౌన్సిలర్ జగదీష్ సూచించారు. మృతుడి ఆత్మకు శాంతి చేకూరాలని, ఆయన కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే శక్తిని భగవంతుడు ప్రసాదించాలని ఆయన ఆకాంక్షించారు.

# మహిళలే ప్రాధాన్యతగా అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తుంది -- రాష్ట్ర కార్మిక ఉపాధి కల్పన గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి

అక్షర కలం, సిద్దిపేట జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 8 : మహిళలే ప్రాధాన్యతగా ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన గనులశాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. గురువారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని వైశ్య సంక్షేమ సంఘ భవనంలో సిద్దిపేట నియోజకవర్గ పరిధిలో గల 140 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను, సిద్దిపేట మున్సిపాలిటీ పరిధిలో ఇందిరమ్మ చీరలను రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వం మహిళల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇచ్చి అన్ని సంక్షేమ, అభివృద్ధి పథకాల రూపకల్పనలో మహిళలకు పెద్దపీట వేసి పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. మహిళా సంఘాలకు వడ్డీలేని ఋణాలు, కుట్టుమిషన్ల పంపిణీ కార్యక్రమాలతోపాటు, మహిళల వ్యాపారవేత్తలుగా ఎదిగేందుకు పెట్రోల్ బంక్ లను కూడా కేటాయించి ప్రోత్సహిస్తుందని అన్నారు. ప్రభుత్వం ఆదేశాలు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని లక్ష్యంతో చేపట్టిన బ్రేక్ ఫాస్ట్ పథకం ద్వారా రాష్ట్రంలో 20 లక్షల బ్రేక్ ఫాస్ట్ లను ప్రతిరోజు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఈ బ్రేక్ ఫాస్ట్ వలన విద్యార్థులు సంతోషంగా ఉన్నారని అన్నారు. పేదలెవరు గుడిసెలలో నివాసం ఉండరాదు అనేది ప్రభుత్వం లక్ష్యమని దానిలో భాగంగా ఇందిరమ్మ ఇండ్ల పథకంలో తీసుకురావడం జరిగిందని అన్నారు. రాష్ట్రంలోని మిగతా జిల్లాల కన్నా సిద్దిపేట జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల పథకం ముందు వరుసలో ఉందని అన్నారు. ఒక సిద్దిపేట నియోజకవర్గంలోనే 3500 ఇండ్లకు 2500 నిర్మాణం పూర్తయ్యాయని తెలిపారు. పేదలు కడుపునిండా భోజనం చేయాలని ఉద్దేశంతో ఉచిత సన్న బియ్యం పంపిణీ పథకం,



కొత్త రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమాలు చేపట్టామని అన్నారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ను తీసుకు వచ్చిందని దానితో వేలాది మంది పేద విద్యార్థులు నాణ్యమైన ఉచిత విద్యను పొందుతున్నారని అన్నారు. దుబ్బాకలో 200 కోట్ల రూపాయలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూలు ను ఏర్పాటు చేయబోతున్నామని దానిలో 2500 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తారని అన్నారు. ప్రభుత్వ స్కూళ్లలో విద్యా నాణ్యతను పెంచేందుకు డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయుల నియామకాల చేపట్టామని తెలిపారు. ప్రకృతి వైపరీత్యం ఎల్ నీనో ప్రభావం రాష్ట్రంపై అధికంగా ఉండబోతుందని, కరెంట్ వినియోగం పెరిగిందని, వచ్చే జూన్ వరకు వర్షాలు పడే అవకాశాలు లేవని, రిజర్వాయర్ లలో ఉన్న నీటిని త్రాగునీరు కోసం ఉపయోగించడం జరుగుతుందని ప్రభుత్వ సూచనలు, ఆదేశాలను పాటిస్తూ ఎల్ నినోను ఎదుర్కొనేందుకు మానసికంగా ప్రజలు సిద్ధం కావాలని సూచించారు. కళ్యాణ లక్ష్మి షాదీ, ముబారక్ పథకం లబ్ధిదారులకు, ఇందిరమ్మ చీరలను అందుకున్న మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా కలెక్టర్ హైమావతి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఆర్టీసీ లో ఉచిత ప్రయాణం తదితర అన్ని ప్రభుత్వ కార్యక్రమాల్లో మహిళలు భాగస్వాములై ప్రభుత్వ లబ్దిదారుల్లో మహిళలు అగ్రస్థానంలో ఉన్నారనీ మిగతా అన్ని ప్రభుత్వ పథకాలను మహిళలు తప్పకుండా ఉపయోగించుకోవాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో పద్మశాలి రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ శ్రీనివాస్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దరిపెల్లి చంద్రం, సిద్దిపేట ఆర్డీవో సదానందం, సిద్వత నియోజకవర్గ ఆత్మ చైర్మన్ పూజల గోపికృష్ణ, మార్కెట్ కమిటీ చైర్మన్లు, ఇతర ప్రజాప్రతినిధులు, రెవెన్యూ మరియు మున్సిపల్ సిబ్బంది, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# సేంద్రీయ పద్ధతిలో చేస్తున్న వ్యవసాయ క్షేత్రాన్ని క్షేత్రస్థాయిలో సందర్శించిన జిల్లా కలెక్టర్ హైమావతి

**అక్షర కలం సిద్దిపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 8 :**

జిల్లాలోని ములుగు మండలం క్షీరసాగర్ గ్రామంలోని రైతు నరేష్ రెడ్డి రెండున్నర ఎకరాల విస్తీర్ణంలో పూర్తిగా సేంద్రీయ



పద్ధతిలో చేస్తున్న వ్యవసాయ క్షేత్రాన్ని జిల్లా కలెక్టర్ హైమావతి గురువారం క్షేత్రస్థాయిలో సందర్శించారు. క్షీరసాగర్ గ్రామానికి చెందిన నరేష్ రెడ్డి దంపతులు ఇరువురు సాఫ్ట్వేర్ ఉద్యోగులు వారికి వ్యవసాయం మీద ఉన్న మక్కువతో పూర్తిగా సేంద్రియ పద్ధతిలో రెండున్నర ఎకరాలలో రకరకాల వడ్లు, పండ్ల, కూరగాయలు పండించడం జరుగుతుందని, ప్రతి వారం సెలవు రోజున కుటుంబంతో ఇక్కడికి వస్తారని గ్రామస్తులు తెలిపారు. ఈ సందర్భంగా సేంద్రీయ పద్ధతుల్లో సాగు చేస్తున్న వివిధ పంటలను, ప్రకృతి ఆధారిత ఎరువుల వినియోగాన్ని పరిశీలించారు. గ్రామస్తులతో మాట్లాడుతూ సేంద్రీయ వ్యవసాయం ద్వారా భూసారం పరిరక్షణతో పాటు నాణ్యమైన, ఆరోగ్యకరమైన పంటల ఉత్పత్తికి అవకాశం ఉందని తెలిపారు. సేంద్రీయ వ్యవసాయాన్ని మరింత ప్రోత్సహించేందుకు రైతులకు అవసరమైన సాంకేతిక సహకారం, సబ్సిడీ విత్తనాలు, ఎరువులు అందిస్తుందని ప్రతి రైతు సేంద్రీయ వ్యవసాయ చెయ్యాలని తెలిపారు. రైతు నరేష్ రెడ్డితో ఫోన్ లో మాట్లాడుతూ చాలా బాగా వ్యవసాయం చేస్తున్నారని, సేంద్రీయ వ్యవసాయం చెయ్యాలనే వారికి మీరొక ఆదర్శంగా నిలుస్తారని అభినందించారు. కలెక్టర్ వెంట తహసిల్దార్, స్థానిక సర్పంచ్ బాలరెడ్డి, ప్రజా ప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలపై దాడి యత్నాన్ని ఖండిస్తూ నిరసన.. బీజేపీకి సాదుల పవన్ కుమార్ హెచ్చరిక

**అక్షర కలం సిద్దిపేట అక్టోబర్08:**

మహిళా ఎన్ఎస్‌యూఐ నాయకులపై బీజేపీ కార్యకర్తలు దాడికి ప్రయత్నించారని ఆరోపిస్తూ సిద్దిపేటలో కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ శ్రేణులు తీవ్ర నిరసన వ్యక్తం చేశాయి. ఈ ఆందోళనలో జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సాదుల పవన్ కుమార్ బీజేపీ తీరుపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. మహిళా కార్యకర్తలపై దాడికి ప్రయత్నించడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని ఆయన విమర్శించారు. గురువారం సిద్దిపేట బస్టాండ్ సమీపంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు ప్రశాంత్ రాచకొండ ఆధ్వర్యంలో కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. మహిళా నాయకులపై దాడికి ప్రయత్నించడాన్ని ఖండిస్తూ బీజేపీకి వ్యతిరేకంగా





నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సాదుల పవన్ కుమార్ మాట్లాడుతూ.. ఒకవైపు 'బేటీ బచావో.. బేటీ పడావో' అంటూ నినాదాలు చేసే బీజేపీ.. మరోవైపు మహిళా కార్యకర్తలపై దాడులను ప్రోత్సహిస్తోందని ఆరోపించారు. మహిళలపై దాడికి ప్రయత్నించిన ఘటనను కేవలం రాజకీయ వివాదంగా చూడకూడదని, మహిళా సమాజంపై జరిగిన దాడిగా పరిగణించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మహిళా కార్యకర్తలపై దాడికి ప్రయత్నించిన బీజేపీ నాయకులు, కార్యకర్తలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పవన్ కుమార్ కోరారు. ఈ ఘటనపై బీజేపీ రాష్ట్ర నాయకత్వం స్పందించాలని, సిద్దిపేట బీజేపీ జిల్లా అధ్యక్షుడు, సంబంధిత నాయకులు తెలంగాణ మహిళా సమాజానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మహిళల గౌరవం, భద్రత విషయంలో రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీలు బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. అనంతరం బీజేపీ జిల్లా పార్టీ కార్యాలయం వైపు వెళ్లేందుకు కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ శ్రేణులు ప్రయత్నించగా పోలీసులు వారిని అడ్డుకున్నారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారకుండా పోలీసులు పలువురు నాయకులు, కార్యకర్తలను అదుపులోకి తీసుకున్నారు. ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు ప్రశాంత్ రాచకొండ, సాదుల పవన్ కుమార్ తో పాటు పలువురిని సిద్దిపేట వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు ప్రశాంత్ రాచకొండ కూడా బీజేపీ నాయకత్వంపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. మహిళా కార్యకర్తలపై దాడికి ప్రయత్నిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఎన్ఎస్‌యూఐ నాయకులు తలుచుకుంటే బీజేపీ నాయకులు, కార్యకర్తలు రోడ్లపై తిరగలేరంటూ ఆయన ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ సిద్దిపేట జిల్లా అధ్యక్షురాలు ముద్దం లక్ష్మి, ఏఎంసీ వైస్ చైర్మన్ బుస్సా వంశీ, ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర కార్యదర్శి సనా, మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రజినీతో పాటు ఎన్ఎస్‌యూఐ సుధీర్, యూత్ కాంగ్రెస్ నాయకులు కరుణాకర్, రాజిరెడ్డి, చిన్న అజ్మత్, బైరి చింటూ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వైద్య పరీక్షలు, స్కానింగ్ కేంద్రాల దోపిడీకి అడ్డుకట్ట వేయాలి

### పేదల జేబులు ఖాళీ చేస్తున్న కేంద్రాలపై తనిఖీలు చేపట్టాలి

### అనుమతులు లేని కేంద్రాలను మూసివేయాలి.. యువజన సమాఖ్య డిమాండ్

**మహబూబ్‌నగర్. అక్టోబర్ 8 అక్షర కలం :**

జిల్లా కేంద్రంలో ఇష్టారాజ్యంగా కొనసాగుతున్న ప్రైవేటు వైద్య పరీక్షలు, స్కానింగ్ కేంద్రాలపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు తక్షణమే తనిఖీలు చేపట్టి కఠిన చర్యలు తీసుకోవాలని అఖిల భారత యువజన సమాఖ్య రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు కొండపల్లి రాము డిమాండ్ చేశారు. సీపీఐ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కొన్ని ప్రైవేటు ఆసుపత్రులు, స్కానింగ్ కేంద్రాలు కుమ్మక్కై పేద, మధ్యతరగతి ప్రజలను దోపిడీ చేస్తున్నాయని ఆరోపించారు. వైద్యుల వద్దకు చికిత్స కోసం వెళ్లిన రోగులకు అవసరం లేని పరీక్షలు, స్కానింగ్‌లు సూచిస్తూ నిర్దిష్ట కేంద్రాలకు పంపిస్తున్నారని విమర్శించారు. వైద్యులు, స్కానింగ్ కేంద్రాల నిర్వాహకుల మధ్య కమీషన్ల వ్యవహారం కొనసాగుతోందని, ఒక్కో రోగిపై సగానికి పైగా కమీషన్లు చెల్లిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయని రాము తెలిపారు. ఈ వ్యవహారం కారణంగా ఇప్పటికే ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న పేద కుటుంబాలపై అదనపు భారం పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. పేదరికం, వలసలతో సతమతమవుతున్న పాలమూరు జిల్లాలో ప్రజల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని వైద్య పరీక్షల పేరుతో వేల రూపాయలు వసూలు చేయడం దారుణమని అన్నారు. వైద్య పరీక్షల ధరల విషయంలో పారదర్శకత లేకపోవడంతో ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ప్రత్యేక బృందాలతో తనిఖీలు నిర్వహించి అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న స్కానింగ్, వైద్య పరీక్షల కేంద్రాలను గుర్తించి మూసివేయాలని డిమాండ్ చేశారు. అధిక రుసుములు వసూలు చేస్తున్న కేంద్రాలపై జరిమానాలు విధించాలని, ప్రభుత్వం నిర్ణయించిన పరీక్షల ధరల పట్టికను ప్రతి కేంద్రంలో ప్రజలకు కనిపించేలా తప్పనిసరిగా ప్రదర్శించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అధికారులు స్పందించకపోతే యువజన సమాఖ్య ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని రాము హెచ్చరించారు. సమావేశంలో యువజన సమాఖ్య జిల్లా అధ్యక్షుడు బసవరాజు, బి. మహేష్‌బాబు, విద్యార్థి సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్, దళిత హక్కుల పరిరక్షణ సమితి జిల్లా నాయకులు సురేష్, బద్రి, రఘు, శరత్, రామ్‌రెడ్డి, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955